మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 40 శుక్రవారం 11 - 07 - 2025 పేజీలు: 8 వెల: 4

## పెట్టుబడి మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



3లో..



# తండ్రి పట్ల కుమారుడిగా.. ముఖ్యమంత్రి పట్ల మంత్రిగా

- శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులో మెగా పీటీఎం 2.0 కార్యక్రమం
- పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సీఎం, మంత్రి సహపంక్తి భోజనం
- డాక్టర్ అవుతానన్న విద్యార్థినికి అండగా ఉంటానని లోకేష్ భరోసా
- ఇస్రో శాస్త్రవేత్త కావాలన్న మరో విద్యార్థినిని అభినందించిన మంత్రి
- మహిళలను కించపరిచే పదాలు వాడొద్దని లోకేశ్ పిలుపు

మన గళం, శ్రీ సత్యసాయి జిల్లా : తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు భోజనం చేసిన ప్లేటును రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్వయంగా తీసి తన వినమ్రతను చాటుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఈ ఘటన అందరి దృష్టిని ఆకర్షించింది. తండ్రి పట్ల కుమారుడిగా, ముఖ్యమంత్రి పట్ల మంత్రిగా ఆయన చూపిన గౌరవం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. వివరాల్లోకి వెళితే.. కొత్తచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వారు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సహపంక్తి భోజనంలో సీఎం, మంత్రులతో పాటు విద్యార్థులు ఒకేచోట కూర్చొని భోజనం చేయడం ప్రత్యేకంగా నిలిచింది. భోజనం ముగిసిన తర్వాత, చంద్రబాబు లేవగానే ఆయన తిన్న ప్లేటును లోకేశ్ స్వయంగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటి ంచారు. 9వ తరగతి చదువుతున్న సి. అంజలి అనే

2 లో..



## ఢిల్లీలో భూకంపం

- భూమి అంతర్భాగంలో సుమారు 10 కిలోమీటర్ల లోతులో చోటు చేసుకున్న ప్రకంపన

మన గళం, న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీ మరోసారి భూకంపానికి వణికిపోయింది. గురువారం ఉదయం 9.04 గంటల సమయంలో ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతాలతోపాటు హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో భూమి స్వల్పంగా కంపించింది. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించిన సమాచారం ప్రకారం, ఈ భూకంపం

2లో..

## ఆగని ఇజ్రాయిల్ దాడులు



వంద మందికి పైగా పాలస్తీనియన్ల మృతి

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: పాలస్తీనాలోని గాజాపై ఇజ్రాయిల్ భీకర దాడులు చేస్తోంది. ఆహారం కోసం సహాయ శిబిరాల వద్ద బారులు తీరిన ప్రజలపై సైతం అమానుషంగా విరుచుకుపడుతోంది. గత 24 గంటల కాలంలో ఇజ్రాయిల్ జరిపిన దాడులలో 105 మంది పాలస్తీనియన్లు మరణించారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

2 లో..

## నిరుపేద కుటుంబానికి హోంమంత్రి అనిత అండ

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న హోం మంత్రి
- తక్షణం ఆర్థిక సహాయం అందజేత



మన గళం, అనకాపల్లి జిల్లా : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు 'జీరో పావర్టీ - పీ4 - మార్గదర్శి - బంగారు కుటుంబం' పాలసీకి విశేష స్పందన వస్తోంది. పేదలకు చేయూతనిచ్చేందుకు పీ4లో భాగస్వాములయ్యేందుకు సంపన్న వరాలు ముందుకు వస్తున్నాయి. ఎంతో మంది ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఇప్పుడు తాజాగా.. ఓ నిరుపేద కుటంబానికి హోం మంత్రి వంగలపూడి అనిత అండగా నిలిచారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు హోం మంత్రి. పీ4 విధానంలో నిరుపేద కుటుంబానికి మంత్రి అనిత అన్ని విధాలుగా సాయంగా నిలిచారు. యస్ రాయవరం మండలం దార్లపూడి గ్రామానికి చెందిన బాబ్జి కుటుంబానికి ఉపాధి కొరకు రెండు జర్సీ ఆవులను కొనిచ్చారు మంత్రి. అలాగే వారి కుమారుడు రూపస్ చదువు పూర్తయ్యే వరకు అయ్యే పూర్తి ఖర్చును హోంమంత్రి భుజాన

2 లో..

## మహిళ వినతికి స్పందించిన పవన్

- ఓ మహిళ కష్టం చూసి చలించిపోయిన డిప్యూటీ సీఎం



మన గళం, అమరావతి : ఎవ్వరు ఎలాంటి ఆపదలో ఉన్నా, తమకు సహాయం చేయండి అని అర్థిస్తే చాలు వెంటనే స్పందిస్తారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఇటీవల తీవ్ర కష్టాల్లో ఉన్న నటి పాకీజాకు డిప్యూటీ సీఎం ఆర్థిక సాయం అందించారు. ఇలా ఎంతో మందికి.. అనేక విధాలుగా సహాయం అందించారు ఉపముఖ్యమంత్రి. ఇప్పుడు తాజాగా ఓ మహిళ కష్టం

2లో..


## ఛత్తీస్‌గఢ్‌లో 12 మంది నక్సల్స్ లొంగుబాటు



మన గళం డెస్క్ : ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో బుధవారం మొత్తం 12 మంది నక్సలైట్లు అధికారుల ఎదుట లొంగిపోయ్యారు. వీరిలో తొమ్మండుగురిపై కలిపి రూ 28.50 లక్షల నజరానా ప్రకటితం అయి ఉంది. నక్సల్స్ ప్రాబల్య ఈ జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన లాన్ వర్రట్టు అంటే మీ గ్రామానికి, మీ ఇళ్లకు మీరు చేరండి అనే చైతన్య ఉద్యమంలో భాగంగా వీరు సరెండర్ అయ్యారు. వీరి సరెండర్ విషయాన్ని దంతేవాడ ఎస్పి గౌరవ్ రాయ్

2 లో..

## ఏపీలో జనగణనకు పచ్చ జెండా



మన గళం, అమరావతి : రాష్ట్రంలో జనగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2027 మార్చి 1 నుంచి ఏపీ వ్యాప్తంగా జనగణన ప్రక్రియ ప్రారంభంకానుంది. ఈ మేరకు ఈరోజు (గురువారం) జీఏడీ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జనగణన గెజిట్

2 లో..

## తోతాపురి రైతుల కష్టాలపై షర్మిల ఆవేదన

- కూటమి ప్రభుత్వం మద్దతు ధర కల్పించడంలో విఫలమైందని విమర్శ
- బంగారుపాళ్యంలో జగన్ పర్యటన ఓ రాజకీయ డ్రామా అని ఆరోపణ



మన గళం, అమరావతి : రాష్ట్రంలో అధికార కూటమి, ప్రతిపక్ష వైసీపీ మధ్య నువ్వు కొట్టినట్లు చెయ్యి, నేను ఏడ్చినట్లు చేస్తా అన్నట్లుగా వ్యవహారం నడుస్తోందని

2 లో..



## కాకాణిని రెండో రోజు విచారణ

మన గళం, నెల్లూరు : కనుపూరు చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపారన్న ఆరోపణలతో నమోదైన కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు రెండో రోజు కూడా తమ కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి కీలక సమాచారం రాబట్టేందుకు అధికారులు ఆయన్ను లోతుగా ప్రశ్నిస్తున్నారు. ఈ ఉదయం నెల్లూరు జిల్లా

2లో..

## ముగిసిన ప్రధాని విదేశీ పర్యటనలు



మన గళం, న్యూఢిల్లీ : 8 రోజుల విదేశీ పర్యటనలు ముగిం చుకొని ప్రధాని మోడీ భారత్‌కు చేరుకున్నారు. చివరగా నిన్న నమీబియాలో పర్యటించిన ఆయన ప్రత్యేక విమానంలో భారత్ తిరిగి వచ్చారు. ఈ పర్యటనలో ప్రధాని మోడీ అనేక కీలక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు.. మూడు దేశాల నుంచి అత్యున్నత పురస్కారాల ను అందుకున్నారు. అలాగే మూడు దశాబ్దాల తర్వాత భారత ప్రధాని ఘనా సందర్శించడం ఇదే మొదటిసారి గా నిలిచింది. ఘనా అధ్యక్షుడితో ద్వైపాక్షిక చర్చలు, ఆర్థిక, ఇంధన, రక్షణ రంగాల్లో సహకారం పై దృష్టి పెట్టాయి.అలాగే 1999

2లో..

# ఢిల్లీలో భూకంపం



తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4.4గా నమోదైంది. భూకంప కేంద్రం హర్యానాలోని జజ్జర్‌గా గుర్తించబడింది. ఇది భూమి అంతర్భాగంలో సుమారు 10 కిలోమీటర్ల లోతులో చోటు చేసుకున్న ప్రకంపన అని అధికారులు తెలిపారు. ఈ ప్రకంపనలతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. భవనాల్లో ఉన్న వారు బయటకు పరుగులు తీశారు. ముఖ్యంగా ఢిల్లీ, నోయిడా, గజియాబాద్, గురుగ్రామ్ ప్రాంతాల్లో ప్రజలు భయంతో భవనాల నుంచి బయటకు వచ్చి రోడ్లపైకి వచ్చారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఉద్యోగులు తక్షణమే ఆఫీసులను ఖాళీ చేశారు. కొన్ని స్కూళ్లలో విద్యార్థులను భద్రతా దృష్టితో బయటకు తరలించారు. భూకంపం కారణంగా ఇప్పటి వరకు ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. అయితే భవిష్యత్తులో మరింత ప్రకంపనలు రావచ్చనే భయంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. భూకంప తీవ్రత తక్కువగా ఉన్నా, అది జనాభా దట్టంగా ఉన్న ప్రాంతంలో సంభవించడంతో భయం పెరిగింది. ప్రస్తుతానికి పరిస్థితి సాధారణంగా ఉందని, భూకంప తీవ్రతపై ఇంకా గమనిస్తున్నామని అధికారులు తెలిపారు.

# ఆగని ఇజ్రాయిల్ దాడులు

ఇదిలావుండగా కాల్పుల విరమణపై చర్చించేందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూతో రెండోసారి సమావేశమయ్యారు. అయితే ఈ చర్చలలో పురోగతి కన్పించలేదని సమాచారం. దక్షిణ లెబనాన్‌లోని హెజ్బులా మౌలిక సదుపాయాల స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేశానని ఇజ్రాయిల్ సైన్యం తెలిపింది. జబాల్ బ్లాట్‌లో ఆయుధ డిపోలు ఉన్న ఓ ప్రాంగణాన్ని తమ దళాలు నాశనం చేశాయని చెప్పింది. లాబోహన్స్ ప్రాంతంలో హెజ్బులా ఆయుధ స్థావరాన్ని గుర్తించామని కూడా పేర్కొంది. అయితే దీనిపై హెజ్బులా నుండి ఎలాంటి స్పందన రాలేదు. కాగా అమెరికా, ఇజ్రాయిల్ మద్దతుతో నడుస్తున్న వివాదాస్పద సహాయ కేంద్రాల వద్ద జరిగిన దాడులలో ఇప్పటి వరకూ మరణించిన వారి సంఖ్య 770కి చేరింది. సెంట్రల్ గాజాలో ఆహార పంపిణీ కేంద్రాన్ని మూసివేయడంతో వేలాది మంది పాలస్తీనీయులు దక్షిణ ప్రాంతం వైపు తరలిపోతున్నారు. ఉత్తర గాజాలోని ఆస్పత్రులను విద్యుత్ కొరత వేధిస్తోంది. ఫలితంగా వందలాది మంది చనిపోయే ప్రమాదం ఉన్నదని ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. రఫా నగరంలోని ఓ సహాయ కేంద్రంపై ఇజ్రాయిల్ దళాలు జరిపిన కాల్పులలో చనిపోయిన వారి సంఖ్య ఎనిమిదికి చేరింది. అమెరికా, ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆహార పంపిణీ కేంద్రాల వద్ద గందరగోళం నెలకొంటోంది. ఆహార పదార్థాలను ఎప్పుడు పంపిణీ చేస్తారో ఎవరూ చెప్పడం లేదు. దీంతో ప్రజలు తెల్లవారుజాము నుండే అక్కడ పెద్ద ఎత్తున గుమిగూడుతున్నారు. సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నార్తులపై కూడా ఇజ్రాయిల్ దాడులు సాగిస్తోంది. ఇదిలావుండగా ఇంధన కొరతతో విలవిలలాడుతున్న గాజా ఆస్పత్రులకు వెంటనే సరఫరాలు ప్రారంభించాలని, లేని పక్షంలో వాటిని మూసివేయక తప్పదని ఐరాస మానవ హక్కుల కార్యాలయం ప్రతినిధి ఆందోళన వ్యక్తం చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో 12 మంది నక్సల్స్ లొంగుబాటు

విలేకరులకు తెలిపారు. 2020 జూన్‌లో తలపెట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 1005 మంది నక్సల్స్ సరెండర్ అయ్యారు. వీరిలో 249 మందిపై రివార్డులు ఉన్నాయి. క్రమేపీ నక్సలైట్లు తమ పంథా వీడి జనం బాట పట్టడం సంతోషకర పరిణామం అని ఎస్‌పి తెలిపారు. సరెండర్ అయిన వారి సంఖ్య ఇప్పుడు వేయి దాటడటం ప్రభుత్వం చేపట్టిన దూరదృష్టితో కూడిన కార్యాచరణ పథకాల ఫలితం అని వివరించారు. భద్రతా బలగాల నిరంతర చర్య, స్థానిక తెగల సహకారంతోనే ఇప్పటి పరిణామం సాధ్యం అయిందని తెలిపారు. ఇంతకాలం యువత మావోయిస్టు శుష్క సిద్ధాంతాలకు లొంగిపోయి అడవిదారిపట్టింది. ఇప్పుడు వీరు తిరిగి జనజీవన స్రవంతి లోకి రావడం, తమ ఇళ్లకు, తమ బతుకు పంథాకు చేరడం కీలక పరిణామం అని హర్షం వ్యక్తం చేశారు. సీనియర్ పోలీసు అధికారులు, సిపిఆర్‌ఎఫ్ వర్గాల ఎదుట ఇద్దరు మహిళలు సహా 12 మంది సరెండర్ అయినట్లు చెప్పారు. దట్టమైన అడవులు, మావోయిస్టు నాయకత్వంలో చెలరేగుతున్న విభేదాల క్రమంలో నక్సల్స్ లొంగుబాటు , ప్రత్యేకించి యువతరం ఎక్కువగా లొంగిపోతోందని తెలిపారు. పైగా ప్రభుత్వం చేపడుతున్న పలు పునరావాస పథకాలు , ఊళ్లకు తరలండి కార్యక్రమాల పట్ల ఆకర్షితులు అయ్యి ఈ లొంగుబాటలు సాగుతున్నాయని తెలిపారు. ఇప్పుడు సరెండర్ అయిన వారిలో బుర్సు పుణేం (52), అమిత్ అలియాస్ హింగా బర్సా కూడా ఉన్నారు. వీరు గడ్చిరోలి డివిజన్ మావోయిస్టుల ఒకే దళంలో వీరు చురుకైన పాత్ర పోషిస్తున్నారు. వీరిని పట్టిస్తే రూ 8 లక్షలు చొప్పున ఇస్తామని అధికారులు ప్రకటించారు.



# ముగిసిన ప్రధాని విదేశీ పర్యటనలు

తర్వాత భారత ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశాన్ని సందర్శించారు. ఇరు దేశాల మధ్య ఆరోగ్యం, డిజిటల్ టెక్నాలజీ, రక్షణ రంగాల్లో సహకారం పై చర్చలు జరిగ్గా.. ఆరు ఒప్పందాలు కుదిరాయి. రియో డి జనీరోలో 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని పాల్గొన్న అనంతరం బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వాతో చర్చలు జరిపారు. రక్షణ, వాణిజ్యం, గ్లోబల్ సౌత్ దేశాలతో సహకారంపై ఇరు దేశాలు దృష్టి సారించాయి. అలాగే నమీబియా పర్యటనలో వజ్రాల వ్యాపారం, ఆర్థిక సంబంధాలపై ఒప్పందాలు కీలక ఒప్పందాలు కుదిరాయి.

# తండ్రి పట్ల కుమారుడిగా, ముఖ్యమంత్రి పట్ల మంత్రిగా

విద్యార్థిని, ఆమె తల్లి రాధమ్మను పలకరించి వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తాను డాక్టర్ కావాలనుకుంటున్నానని అంజలి చెప్పగా, ఆమె చదువుకు తాను అన్ని విధాలా అండగా ఉంటానని లోకేశ్ భరోసా ఇచ్చారు. అదేవిధంగా, ఇస్రో శాస్త్రవేత్త కావాలనే లక్ష్యంతో ఉన్న బిందుప్రియ అనే మరో విద్యార్థినిని ఆయన అభినందించారు. ఇటీవలి కేబినెట్‌లో 'ఏపీ స్పేస్ పాలసీ'కి ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తుచేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే మహిళలను కించపరిచే పదజాలాన్ని ప్రతి ఒక్కరూ మానుకోవాలని ఈ



సందర్భంగా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు,



అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి హోంమంత్రి అనిత అండ

వేసుకున్నారు. తక్షణం ఆర్థిక సహాయం అందజేశారు. 2012లో జరిగిన రోడ్డు ప్రమాదం బాబ్జిని వికలాంగుడిగా మార్చింది. దీంతో కుటుంబపోషణ భారంగా మారింది. ఈక్రమంలో వారం రోజులు క్రితం నక్కపల్లి క్యాంప్ కార్యాలయంలో హోంమంత్రి అనితను కలిసి తన కష్టాలు చెప్పుకున్నాడు బాబ్జి. బాబ్జి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ దీనస్థితి విని మంత్రి చలించిపోయారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తలపెట్టిన మహాయజ్ఞం 'జీరో పావర్టీ - 4 -మార్గదర్శి - బంగారు కుటుంబం' ద్వారా బాబ్జి కుటుంబానికి హోంమంత్రి అండగా నిలిచారు. తమకు అండగా నిలబడి, ఆర్థిక సాయం అందించిన హోంమంత్రి అనితకు బాబ్జి - లక్ష్మి దంపతులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.



# మహిళ వినతికి స్పందించిన పవన్

చూసి చలించిపోయారు. ఆ మహిళ సమస్య విన్న వెంటనే తక్షణమే స్పందించారు డిప్యూటీ సీఎం. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఓ మహిళ వినతి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం.. ఈ సమస్యను విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకువెళ్లారు. ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలని పవన్‌ను విజయనగరానికి చెందిన గండబోయిన సూర్యకుమారి అనే మహిళ కోరారు. మయన్మార్ సరిహద్దుల్లో



బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ ఇద్దరు కుమారులతో పాటు 8 మంది మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో ఉన్నట్లు డిప్యూటీ సీఎంకు మహిళ చెప్పారు. దీనిపై వెంటనే స్పందించిన పవన్.. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరారు. ఈ వ్యవహారంపై విదేశీ వ్యవహారాల శాఖ సానుకూలంగా స్పందించింది. విదేశాల్లో మగ్గుతున్న వారిని వెనక్కి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం పవన్‌కు విదేశీ వ్యవహారాల శాఖ హామీ ఇచ్చింది.

# ఏపీలో జనగణనకు పచ్చ జెండా

నోటిఫికేషన్‌ను సర్కార్ తిరిగి ప్రచురించింది. 2027లో దేశవ్యాప్తంగా జనగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. జనగణన కోసం ఈ ఏడాది జూన్ 16న కేంద్ర హోం శాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనగణన 2027లో దేశవ్యాప్తంగా జనగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. జనగణన కోసం ఈ ఏడాది జూన్ 16న కేంద్ర హోం శాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనగణనప్రారంభంకానుంది. అదేరోజు ఏపీ వ్యాప్తంగా కూడా జనగణన ప్రక్రియ మొదలుకానుంది.




# తోతాపురి రైతుల కష్టాలపై షర్మిల ఆవేదన

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఒకవైపు తోతాపురి మామిడి రైతులు ధరలు పతనమై కన్నీరు పెడుతుంటే, మరోవైపు ఈ రెండు పార్టీలు రాజకీయ డ్రామాలకు తెరలేపాయని ఆమె సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. బంగారుపాళ్యంలో వైఎస్ జగన్ పర్యటనను ఆమె ఓ పెద్ద నాటకంగా అభివర్ణించారు. కూటమి ప్రభుత్వ దర్శకత్వంలో, పోలీసుల సహకారంతో ఈ "బంగారుపాళ్యం వైసీపీ మామిడికాయ సినిమా"ను రక్తి కట్టించారని ఎద్దేవా చేశారు. పరామర్శల పేరుతో వేలాది మందితో బలప్రదర్శన చేస్తుంటే, ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషించిందని విమర్శించారు. ప్రధాని మోదీకి జగన్ దత్తపుత్రుడు కావడం, వారి మధ్య అక్రమ పొత్తు ఉండటం వల్లే రాష్ట్రంలో ఆయనకు పూర్తి స్వేచ్ఛ లభిస్తోందని, అందుకే ఎలాంటి చర్యలు ఉండటం లేదని షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. తోతాపురి రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని షర్మిల దుయ్యబట్టారు. కిలోకు 16 రూపాయలు ఇస్తే తప్ప తాము కోలుకోలేమని రైతులు వేడుకుంటుంటే, మార్కెట్లో 4 రూపాయలకు మించి ధర పలకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాత్రం 12 రూపాయలు ఇచ్చి న్యాయం చేశామని అబద్ధాలు చెబుతోందని మండిపడ్డారు. ఇది రైతుల కోసం జగన్ చేస్తున్న పోరాటం కాదని, కేవలం డబ్బుతో కూడిన బలప్రదర్శన అని షర్మిల స్పష్టం చేశారు. రైతులపై జగన్ కనబరుస్తున్నది మొసలి కన్నీరేనని ఆమె వ్యాఖ్యానించారు. తోతాపురి రైతుల సమస్యలపై తక్షణం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి, శాశ్వత పరిష్కారం చూపాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

# కాకాణిని రెండో రోజు విచారణ

జైలు నుంచి కాకాణిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, విచారణ నిమిత్తం వెంకటాచలం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. న్యాయవాది సమక్షంలో జరుగుతున్న ఈ విచారణ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది. విచారణ ముగిసిన అనంతరం ఆయన్ను తిరిగి జిల్లా జైలుకు పంపనున్నారు. మొదటి రోజు విచారణలో భాగంగా పోలీసులు కాకాణిపై దాదాపు 30 ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. ముఖ్యంగా ఆయన రాజకీయ, వ్యాపార సంబంధాలపై దృష్టి సారించారు. ఈ కేసులో రెండో నిందితుడిగా (ఏ2) ఉన్న మందల వెంకట శేషయ్యతో ఉన్న పరిచయాలు, అల్లంపాటి నిరంజన్ రెడ్డితో జరిపిన ఆర్థిక లావాదేవీల గురించి పోలీసులు కూపీ లాగుతున్నట్లు తెలుస్తోంది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలి

**– జీవితంలో స్థిరపడి తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలి – జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**

మనగళం, కర్నూలు కలెక్టరేట్: తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం వెల్దుర్తి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్స్, కిట్స్, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని, తల్లిదండ్రులకు అండగా నిలువాలని సూచించారు. పదవ తరగతి మొదటి మెట్టు అని, ఇందులో మంచి మార్కులు సాధించి, అదే ప్రేరణతో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ స్కూల్ లో ఉపాధ్యాయులు చదువుతో పాటు పిల్లలకు హ్యాండ్ రైటింగ్, గణితం తదితర అంశాల్లో ప్రత్యేక శ్రద్ధతో బోధిస్తున్నారని కలెక్టర్ అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మ్యూజికల్ చైర్స్,కబడ్డీ తదితర ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రిజిస్టర్ లను పరిశీలించిన కలెక్టర్: తొలుత జిల్లా కలెక్టర్ విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?ఈరోజు ఎంతమంది హాజరు అయ్యారు?ఎన్ని సెక్షన్ లు ఉన్నాయి? ఎంతమంది క్లాస్ టీచర్లు ఉన్నారు తదితర వివరాలను పరిశీలించారు. 10 వ తరగతి విద్యార్థులందరూ వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ ను ఆదేశించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో నిర్వహిస్తున్న సమావేశంలో కూర్చుని పరిశీలించారు.

విద్యార్థినిని ఓదార్చిన జిల్లా కలెక్టర్ : రెండురోజుల క్రితం హాస్టల్లో జాయిన్ అయిన 6 వ తరగతి విద్యార్థిని మానస ఏడుస్తుండగా జిల్లాకలెక్టర్ ఓదార్చారు. చాక్లెట్ అందజేసి కొద్దిసేపు ముచ్చటించారు. బాగా చదువుకోవాలని, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు గ్రీన్ పాస్పోర్ట్ తో పాటు కలెక్టర్ మొక్కలను అందచేశారు. మొక్కలను వారి తల్లి పేరు మీద వారి ఇళ్ళలో నాటుకోవాలని, ఆ మొక్కల అభివృద్ధి గురించి పాస్పోర్ట్ లో రికార్డు చేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. సమావేశంలో డీఈవో శామ్యూల్ పాల్, వెల్దుర్తి తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, హెడ్ మాస్టర్ చంద్రావతి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాజేష్, జడ్పీటిసి సుంకన్న, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల సొమ్ము అదానికి దోచి పెట్టేందుకే స్మార్ట్ మీటర్లు

మనగళం, కర్నూలు సిటీ: ప్రజల సొమ్ము అదానికి దోచి పెట్టేందుకే స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. రాముడు, నగర కమిటీ సభ్యులు ఎం. భాస్కర్. వార్డు కార్యదర్శి ఎస్. లాల్ మహమ్మద్ విమర్శించారు. కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని రెవెన్యూ కాలనీ, పీవీ. నరసింహారావు నగర్, ఇల్లూరు నగర్ తదితర ప్రాంతాలలో సిపిఎం 43వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్మార్ట్ మీటర్ల పై పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు ఇంటింటికి తిరుగుతూ స్మార్ట్ మీటర్ పెట్టడం వల్ల జరిగే నష్టాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కాకులను కొట్టి గద్దలకు వేయాలన్న రీతిగా పరిపాలన చేస్తుందని విమర్శించారు. ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచం అని ప్రజలకు హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు 20వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై వేశారని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వం అక్రమంగా సఖీ అనే అదాని కంపెనీతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయకుండా కొనసాగించడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్. రోశయ్య. యు. విజయ్ కుమార్, మైదుకూరు హుస్సేన్, వాయిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

మనగళం, కర్నూలు సిటీ: కర్నూల్ నగరంలోని కార్మిక కర్షక భవన్ నందు జూలై 11,12 తేదీలలో జరుగు డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీష పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలలో డివైఎఫ్ఐ చేసిన పోరాటాలను సమీక్షించి రాబోయే కాలంలో మరింత మెరుగ్గా ఉద్యమించేందుకు మహాసభలలో ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. సమావేశంలో ఈ.రాధ, ప్రత్యూష, వరలక్ష్మి, షాహిన్, సుకన్య, ఎం రాధా, మాలన్, విజయ లక్ష్మి, వేనమ్మ సోనియా తదితరుల పాల్గొన్నారు.

# విద్య భవిష్యత్తును నిర్ణయిస్తుంది

**– కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**– మంత్రి టి.జి.భరత్**






మనగళం, కర్నూలు సిటీ: విద్య భవిష్యత్తును నిర్ణయిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం 2.0 సందర్భంగా కర్నూలు టౌన్ మోడల్ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమాలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ విద్య మన భవిష్యత్తుని నిర్ణయిస్తుందన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను వారికి ఇష్టమైన విద్యను అభ్యసించే విధంగా ప్రోత్సహించాలని, ఇష్టం లేని విషయంలో బలవంతంగా వ్యవహరించరాదని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారని, అందులో భాగంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేపట్టారని గుర్తు చేశారు. విద్యార్థులకు మంచి పోషకాహారం ఉండాలన్న ఉద్దేశంతో సన్నబియ్యం సరఫరా చేయిస్తున్నారని, స్కూల్ యూనిఫార్మ్ ,బ్యాగులు, పుస్తకాలు , షూస్ మొదలగునవి నాణ్యమైన ఉత్పత్తులను ఎంచుకొని అందిస్తున్నామని తెలిపారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తున్నామని తెలియజేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. మా తండ్రి చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేస్తున్న సమయంలో ఈ పాఠశాలలో దాదాపు 22 గదులు, మినరల్ వాటర్ ప్లాంట్ మరియు ఆడిటోరియం నిర్మాణం చేయించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి టైక్వాండో పోటీలో మెడల్ సాధించిన విద్యార్థులను సన్మానించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు పర్యావరణం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి విద్యార్థి ఇంటిదగ్గర మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. సమావేశంలో కార్పొరేటర్ మౌనిక రెడ్డి, ఎంఈఓలు సునీత , ఓంకార్ యాదవ్, హెడ్మాస్టర్ ప్రసాద్, విద్యా కమిటీ సభ్యులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# పిల్లల పెంపకం పట్ల తల్లి, దండ్రులు శ్రద్ధ చూపాలి

(మన గళం,కర్నూలు రూరల్) : పిల్లల పెంపకం పట్ల తల్లి,దండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.సరళాదేవి అన్నారు. గురువారం కల్లూరు మండల పరిధిలోని ముజఫర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ మీట్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల కోసం ప్రతి తల్లి,దండ్రులు కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఖచ్చితంగా తల్లి,దండ్రులదేనన్నారు. అనంతరం నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ సి.ఐ. విక్రమసింహ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కారాదన్నారు. ఆపై మాదకద్రవ్యాలు,సైబర్ నేరాలపై అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్.యం. శ్రీప్రసాద్, క మిటి చైర్మెన్ మౌలాలి, గ్రామ పెద్దలు నాగరాజు, సోమన్న, సాయిబాబ,సుధాకరప్ప, బందెనవాజ్, సీనియర్ ఉపాధ్యాయులు గోపాల్, పద్మావతి, వరలక్ష్మి, రఘు యశోద, షమీమ్, సుంకన్న, పెద్దయ్య, విజయ కుమార్, రంగయ్య, రఫీ, సరిత,లలిత, జయవాణి, దుర్గమ్మ, క్రిష్ణవేణి, ఖైరున్నిసా, పి.డి.లు శేఖర్,సుదర్శన్, పీఆర్టీలు రంగన్న, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



# పెట్టుబడి మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

మనగళం, కర్నూలు క్రైం: పెట్టుబడి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, అత్యాసకుపోయి నష్టపోవద్దని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ప్రజలకు సూచించారు. ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. సైబర్ నేరాలు జరుగుతున్నతీరును గురువారం ఎస్పీ వివరించారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగించేందుకు ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులను అనుసరిస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలన్నారు. అధిక లాభాలు ఇస్తామని ప్రలోభ పెట్టే మోసగాళ్లు ప్రత్యేకంగా టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలను టార్గెట్ చేస్తున్నారని గుర్తు చేశారు. అత్యాసకుపోయి కొందరు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో కర్నూలు జిల్లాతోపాటు రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ఆన్‌లైన్ పెట్టుబడి మోసాల కేసులు నమోదవుతున్నాయని చెప్పారు. మోసగాళ్లు ముందుగా టెలిగ్రామ్/వాట్సాప్ గ్రూప్‌లకు “ఇన్వెస్ట్ చేసి డబ్బు డబుల్ చేసుకోండి” అంటూ లింకులు పంపుతారన్నారు. ప్రారంభంలో మీరు పెట్టిన రూ. 1000 లేదా రూ. 2000 కు డబల్ లాభాలు వచ్చేలా నమ్మిస్తారన్నారు. ఆ తర్వాత భారీ లాభాల కోసం మరిన్ని డిపాజిట్లు చేయమంటారు. రూ. 10,000 లేదా రూ. 50,000 వరకూ పెట్టుబడులు పెట్టేలా మాయమాటలు చెప్పి మభ్యపెడుతారని వివరించారు. మోసగాళ్లు అనుకున్న మొత్తం వచ్చిన వెంటనే యాప్/లింక్ బ్లాక్ చేస్తారన్నారు. దీంతో చాలా మంది ఆర్థికంగా నష్టపోతూనే ఉన్నారని, ప్రతిఒక్కరూ ఈ విషయాలను గమనించి మెలగాలని సూచించారు. ఇటీవల ఓ మహిళా ఉద్యోగిని “కంటెంట్ రివ్యూ చేసి డబ్బు సంపాదించండి” అంటూ వచ్చిన లింక్‌లో ఇన్వెస్ట్ చేశారు. తర్వాత యాప్‌కి యాక్సెస్ లేకుండా పోయింది. దీంతో ఏకంగా రూ. 1.2 లక్షలు నష్టపోయారన్నారని గుర్తు చేశారు. అదేవిధంగా ఓ యువకుడు “షేరింగ్ మార్కెట్ ట్రేడింగ్లో గ్యారెంటీ ప్రాఫిట్” అంటూ వచ్చి నకిలీ ట్రేడింగ్ ప్లాట్ ఫామ్‌కు డబ్బు పంపించాడు. రూ. 75 వేలు మోసపోయాడని తెలిపారు.

ప్రజలకు సూచనలు:

– ఆర్బీఐ, సెబీ వంటి చట్టబద్ధ సంస్థల నుండి గుర్తింపు పొందని ఏవైనా ఫైనాన్స్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా డబ్బు పెట్టవద్దు.

– ‘గ్యారెంటీ లాభం’ అని చెప్పే ప్రతీ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌ను సందేహంతో చూడండి.

– డబ్బు పంపే ముందు కంపెనీ యొక్క వెబ్‌సైట్, రివ్యూలు, రిజిస్ట్రేషన్ వివరాలు తెలుసుకోండి.

– ఎలాంటి అనుమానాస్పద లింకులు వచ్చినా క్లిక్ చేయకుండా ఉండండి.

– మోసానికి గురైతే వెంటనే స్థానిక పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ సెల్‌కు ఫిర్యాదు చేయండి.



– కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

# మట్టిని కూడా బంగారంగా మార్చే శక్తి గురువుదలది ..ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

మనగళం, కర్నూలు : మట్టిని కూడా బంగారంగా మార్చే శక్తి గురువులో ఉందని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. గురువారం ఆదోని నెహ్రూ మెమోరియల్ హైస్కూల్ నందు జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0 లో ముఖ్య అతిథిగా గా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ అన్ని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతుందని ఇక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన విధానం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారి ఆలోచన విధానం పాఠశాలల్లో జరుగుతున్నటువంటి అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, కూటమి ఏర్పడ్డాక నూతనంగా అమలు చేస్తున్న వసతులు ప్రవేటు, కార్పొరేటు దీటుగా విద్యా వ్యవస్థ ను మార్పు చేయడానికి ఈ యొక్క సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వందల సంఖ్య లో అనుభవజ్ఞులైన ప్రభుత్వ టీచర్లు మనకు అందుబాటులో ఉన్నారన్నారు. బ్రహ్మాండమైన మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన,రుచికరమైన పౌష్టికాహారాని, సన్న బియ్యంతో అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కో విద్యార్థికి 13,000 రూపాయలు అందిస్తున్నామని ఇలాంటి మంచి ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రం లో ఎప్పుడూ లేదని తెలిపారు. ఆదోనిలో ప్రభుత్వ పాఠశాలలో చదివే ఏ విద్యార్థికి కష్టమొచ్చిన అర్ధరాత్రి అయినా నన్ను వచ్చి కలవచ్చని వెంటనే మీ సమస్య పరిష్కారం కోసం పనిచేస్తానని ఎమ్మెల్యే పార్థసారథి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, స్కూల్ ,టీచర్స్,పేరెంట్స్,స్టూడెంట్స్ పాల్గొన్నారు





# బిఆర్ అంబేద్కర్ గురుకుల(బాయ్స్)పాఠశాల

**– ప్రాంగణంలో మెగా పీటీఎం 2.0 (మెగా పేరెంట్ టీచర్ మీటింగ్)**

డోన్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రాంగణంలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు ఆయనఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ రోజు గురువారం నిర్వహిస్తున్న మెగా పీటీఎం 2.0 కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు విద్యా రంగాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే అద్భుతమైన వేదికలు. మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థుల మూడింటి మధ్య సహకారం ఉండటం తప్పనిసరి. ఇది ఒక బలమైన మూలస్తంభంలా పనిచేస్తుంది. విద్యాభివృద్ధి కేవలం గదిలోని బోర్డు మీద లెక్చర్లతో కాదు, ఇంటి నుండి పాఠశాల వరకు ప్రతి అడుగులో మద్దతు అవసరం. ప్రస్తుతం మన ప్రభుత్వం, అనే సిద్ధాంతంతో, ప్రతి విద్యార్థి మంచి విద్య పొందేందుకు ఎంతో కృషి చేస్తోంది. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం, డిజిటల్ తరగతులు, నూతన మౌలిక సదుపాయాలు, మరియు టీచర్ ట్రైనింగ్‌లు ం ఇవన్నీ మీ పిల్లల భవిష్యత్తు మెరుగుపరచడానికే. ఈ మెగా పీటీఎం 2.0 ద్వారా మన పిల్లల ప్రగతిపై, బోధన ప్రమాణాలపై తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన లభిస్తుంది. అలాగే, ఉపాధ్యాయులకు కూడా తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకునే అవకాశం కలుగుతుంది. నేను మీకు హామీ ఇస్తున్నాను మీ పాఠశాల అభివృద్ధికి, పిల్లల మంచి కోసం కావలసిన సహకారం నా తరపున ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది. మనమంతా కలిసికట్టుగా పనిచేస్తేనే నిజమైన మార్పు సాధ్యం. విద్యార్థులకు ఒక వెలుగైన భవిష్యత్తు నిర్మిద్దాం. ప్రతి విద్యార్థి మన రాష్ట్రానికి ఒక విలువైన సంపదగా ఎదగాలి అని ఎమ్మెల్యే తెలిపారు.. అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోట్ల పట్టణంలోని అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. క్యాంటీన్లో అందించబడుతున్న భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించి అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని ప్రశ్నించారు. ప్రజలకు సక్రమంగా మరియు శుభ్రతతో కూడిన ఆహారం అందుతుందా లేదా అన్నది తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్లు సామాన్య ప్రజల పట్ల ఉన్న బాధ్యతలను ప్రతిబింబిస్తాయి. ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు నానమైన భోజనాన్ని తక్కువ ధరకు అందించడం మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓబులాపురం శశి రెడ్డి, ఓం ప్రకాష్, రవి తదితరులు పాల్గొన్నారు.






# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన: డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి

మన గళం, డోన్, : డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.25,50,925/- అక్షరాల ఇరవై ఐదు లక్షలు యాభై వేల తొమ్మిది వందల ఇరవై ఐదు రూపాయలు) విలువైన చెక్కులు మరియు లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు. లబ్ధిదారులు ముఖ్యంగా ఆరోగ్య సంబంధిత అవసరాల కోసం నిధులు పొందినట్టు తెలియజేయబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, "ప్రజల అవసరాలను ప్రభుత్వ స్థాయిలో గుర్తించి, అవసరమైన సాయాన్ని అందించడం మా బాధ్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి పథకాల ద్వారా బాధితులకు ఉపశమనం కలిగించేందుకు మా ప్రయత్నం కొనసాగుతుంది," అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలు

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



మనగళం, వెలిగోడు: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. నంద్యాల జిల్లా , వెలిగోడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీట్ 2.0 కార్యక్రమానికి జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి పొందిన తల్లులు, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి చర్చించారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించి... హాజరు మార్కుల వివరాలను తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. బాగా చదివి మార్కులు పెంచుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. పాఠశాల విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు వంటి అంశాల పైన విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల అంతా కలియ తిరిగి తరగతి గదులను, పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మెగా పీటీఎం 2.0 లోగో తో ఫోటోలు దిగారు. అలాగే విద్యార్థులతో కలిసి పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్లేలా తల్లిదండ్రులు మార్గనిర్దేశం చేయాలన్నారు. విద్యా ప్రమాణాలు పెంచడం, పిల్లలను ఉన్నత స్థానంలో స్థిరపడేటట్లు ఏ విధంగా చేయాలి, ఇందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పాటు సమాజం కూడా పిల్లలకు ఏ విధంగా అండగా నిలబడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. చదువుతోపాటు ఎక్స్ట్రా కలిక్యులర్ యాక్టివిటీస్ లో కూడా విద్యార్థులు దృష్టి సారించాలి. సమాజంలో ఉన్నతంగా ఉండాలంటే పాజిటివ్ దృక్పథంతో విద్యార్థులు మెలగాలని చెప్పారు. మార్కులు తక్కువ వచ్చాయని ఆత్మనూన్యత భావంతో ఉండకుండా పట్టుదలతో ప్రయత్నించి విజయం సాధించాలన్నారు. విద్యార్థులు పాఠశాలలను దేవాలయంగా భావించాలన్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అంతకుముందుగా ప్రారంభంలో విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు అలరించాయి. కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం





మనగళం, దేవనకొండ: డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని, సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారద్రోలుదామని ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పిలుపునిచ్చారు. గురువారం దేవనకొండ మండలం, కప్పట్రాళ్ళ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో " మెగా టీచర్స్ పేరెంట్ " 2.0 మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమానిక ఈగల్ ఐజి , కర్నూలు జిల్లా ఎస్పీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. " డ్రగ్స్ వద్దు బ్రో " పోస్టర్లను వారు ఆవిష్కరించారు. అదేవిధంగా డ్రగ్స్ వద్దు బ్రో అని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ నిషేధిత గ్రామంగా రాష్ట్రంలోనే కప్పట్రాళ్ళ మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలంటే పిల్లల తోనే సాధ్యమన్నారు. యువత తప్పు ద్రోవ పడకూడదన్నారు. ఐజి ఆకే రవికృష్ణ తన తండ్రి ఆకే పల్లంరాజు జ్ఞాపకార్ధంగా గత ఏడాది 10 వ తరగతి, 9 వ తరగతులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహాన్ని జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఓ లక్ష్యంతో చదవాలన్నారు. ఎక్కడైనా గంజాయి సాగు, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం, తదితరాల గురించి సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. అనంతరం ఈ గల్ ఐజి ఆకే రవికృష్ణ గారు, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ బొజ్జమ్మ, పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య, దేవనకొండ సీఐ వంశీనాథ్, ఎంపిటిసి చింతమాను రూపమ్మ, ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రశాంతి, విశ్రాంత హెడ్ మాస్టర్ రామరాజు, హైస్కూల్ స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ రమేష నాయుడు, వ్యవసాయ అధికారి అక్బర్ బాషా, సే ట్రీస్ మేనేజర్ బి నారాయణ, నవ యూత్ అసోసియేషన్ సీఈవో యు నరసింహులు, ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, గ్రామస్తులు కప్పట్రాళ్ళ మల్లికార్జున, మధు, ఈరన్న, ఎల్ ఐ సి రాజు, చింతమాను రవికుమార్, ఈగల్ టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డోన్ సబ్ ట్రెజరీ కార్యాలయం తనిఖీ

మనగళం, డోన్ : డోన్ ఉప ఖజాన కార్యాలయాన్ని జిల్లా ఖజానా అధికారి లక్ష్మీ దేవి ఆకస్మికంగా తనిఖీ చేసారు. హాజరు పట్టిక, ట్రెజరీ బిల్లు రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యాలయ పరిసరాలను శుభ్రముగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

# ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్

మనగళం, కల్లూరు : కర్నూలు నగరపాలక సంస్థ 32 వార్డు ముజఫర్ నగర్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు బి వెంకట రాముడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి గ్రామ పెద్దలు సిహెచ్ సాయి బాబా, కె సుధాకరప్ప, ఎంసీపి ఆనంద్, ఎస్ ఓబులమ్మ, పాఠశాలల చైర్మన్లు మమత, స్వప్న హాజరై మాట్లాడారు. విద్యార్థులను తల్లిదండ్రులు అన్నివిధాలుగా ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతోపాటు తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీతాలక్ష్మి, ఎస్ మహబూబ్ బాషా, డి శ్రీనివాస్ బాబు, ఎస్ ఇలియాజ్, ఏ ప్రమీలమ్మ, టీ కేథరిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంజు ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మెగా పేరెంట్స్ మీటింగ్:

మన గళం, డోన్ : డోన్ పట్టణంలోని సాంజో స్కూల్ నందు గురువారంరోజు మెగా ( తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం) ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి సోనీ యోగా గురువు, మరియు పి టి ఏ మెంబర్ ఎస్తేర్ రాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి సోనీ గారు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆరోగ్యకరమైన ఆహారం, కొన్ని ఆరోగ్య సూచనలు అందించడం జరిగినది. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు వారి సందేహాలను నివృత్తి చేసుకోవడం జరిగినది. అనంతరం తల్లికి వందనం పై వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగినది. తర్వాత విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్సిసి విద్యార్థులు, స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అంతా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిషా ఫిలిప్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం.



# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి




మనగళం, ఎమ్మిగనూరు: మ్మిగనూరు వీవర్స్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పేరెంట్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను వారు సత్కరించి అభినందించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య, ఎమ్మిగనూరు టౌన్ సీఐ శ్రీనివాసులు, టీడీపీ టౌన్ అధ్యక్షుడు మాచాని మహేష్, వార్డు అధ్యక్షుడు మహేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి పురస్కరించుకొని సున్నిపెంట సాయిబాబా ఆలయం నందు భక్తుల రద్దీ



మనగళం శ్రీశైలం : శ్రీశైల మండల కేంద్రమైన సున్నిపెంటలోని శ్రీ శిర్డీ సాయిబాబా దేవాలయానికి గురు పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేకువజామున నుంచే సాయినాథునికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కూనపులి భాస్కరరావు, పలువురు భక్తులు

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

కాలుష్యంతో 'అమ్మ' పోరాటం

అంతర్జాతీయ ఆధిపత్యం కోసం మానవ వినాశకర బాంబులతో యుద్ధాలకు పాల్పడుతున్నారు. ఈ విపరీత ధోరణితో మానవుడు సృష్టించలేని సహజ సంపదలను ధ్వంసం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితిల్లో మారుతున్న వాతావరణ పరిస్థితులు గర్భిణులపై తీవ్ర దుష్ప్రభావాలు చూపే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. గత ఐదేళ్లలో భూ ఉష్ణోగ్రతలు ప్రమాదకర స్థాయిలో పెరుగుదల చోటుచేసుకుంటున్నట్లు "క్లైమెట్ సెంట్రల్" తాజా అధ్యయనంలో వెల్లడైంది. దీనివల్ల మాతాశిశు ఆరోగ్యానికి సమస్యలు ఎదురవుతాయని సంస్థ స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా 90శాతం దేశాల్లోని 63 శాతం నగరాల్లో పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్నాయి. భారత్‌లోనూ ఈవాతావరణం ఉందని "క్లైమెట్ సెంట్రల్" తన అధ్యయన పత్రంలో హెచ్చరించింది. గత ఐదేళ్లలో అధిక ఉష్ణోగ్రతల నమోదు అనూహ్యంగా పెరుగుతుంది. ఏప్రిల్, మే నెలలో 37-45 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉంటాయి. కొన్నిసార్లు 49 డిగ్రీల వరకు కూడా నమోదవుతాయి. సగటున 30 రోజులు ఈ తరహా ఎండలుంటాయి. తాజా అధ్యయనంలో 37 డిగ్రీల కంటే అధిక ఉష్ణోగ్రతలు ఎండా కాలంలోనే కాకుండా ఇతర సీజన్‌లోనూ ఉన్నట్టు వెల్లడైంది. 2020-24 వరకు ఐదేళ్లపాటు 247 దేశాల్లో, 940 నగరాల్లో ఈ సంస్థ రోజు వారి ఉష్ణోగ్రతలను విశ్లేషించింది. 2020కి ఐదేండ్ల ముందు వాతావరణంలో మార్పులు, ఉష్ణోగ్రతల నమోదు, గర్భిణుల ఆరోగ్యం, ముందస్తు జననాలు తదితర అంశాలను కూడా పరిశీలించింది. వాతావరణంలోని మార్పుల వల్ల గర్భిణులకు ముప్పు దాదాపు రెట్టింపయినట్టు పరిశోధనలో గుర్తించింది. ఇలా క్రమంగా భూ వాతావరణం వేడెక్కడం, ఏడాది పొడవునా ఉక్కపోత వాతావరణం ఉంటుంది. మరోవైపు అకాల వర్షాలు, చలికాలంలోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాతావరణంలో ఇంతలా మార్పులకు ప్రధాన కారణం పొల్యూషన్, పెస్టిసైడ్స్, ప్లాస్టిక్స్-పీపీపీగా నిర్ధారించింది. వాహనాలు, పరిశ్రమల ద్వారా వెలువడుతున్న హానికర ఉద్గారాలు భూతాపాన్ని పెంచేస్తున్నాయి. భూమి, వాయు, జల కాలుష్యాలు, అడ్డగోలుగా అడవుల నరికేయడంలాంటి మానవ చర్యల వల్ల అనేక దుష్ప్రభావాలు ఎదురవుతున్నాయి. 78 దేశాల్లో 2020 నుంచి 2024 సంవత్సరాల్లో గర్భిణులకు ముప్పును పెంచే ఉష్ణోగ్రతలు నమోదయ్యే రోజుల సంఖ్య దాదాపు 30 అదనంగా పెరగడం ఆందోళన కలిగించే అంశం. బొగ్గు, చమురు, గ్యాస్ తదితర శిలాజ ఇంధనాలను అధికంగా వినియోగించడం ద్వారా ఏర్పడిన వాతావరణ కాలుష్యం. గర్భిణులపై ప్రమాదకర ప్రభావాన్ని చూపుతోంది. మన దేశంలోనూ అధిక ఉష్ణోగ్రతల ప్రభావం వారిపై తీవ్రంగానే ఉంది. పనాజీ(గోవా)లో 39 రోజులు, తిరువనంతపురంలో 36, సిక్కింలో 32, ముంబాయి లో 26 చెన్నరు, బెంగళూరు, పూణే నగరాల్లో అదనంగా ఏడు రోజులు గర్భిణులు అధిక ఉష్ణోగ్రతలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇవన్నీ కూడా గత పదేండ్లలోనే చోటు చేసుకున్నాయి.

ముప్పును తగ్గించడం ఎలా అంటే, అడవులను ఇష్టానుసారంగా నరికివేయకుండా, సంరక్షణ చర్యలు చేపట్టాలి. గ్రామాలు, పట్టణాల్లోనూ చిన్నపాటి వనాలను పెంచాలి. కార్భన ఉద్గారాలను తగ్గించాలి. గాలి, నీటి కాలుష్యం అరికట్టాలి. కాలుష్య రహిత పరిశ్రమలను, వాహనాలను ప్రోత్సహించాలి. ఇంతగా పొల్యూషన్ పెరుగుతున్న పరిస్థితిలో గర్భిణీ దశ నుంచి ప్రసవం వరకూ..సాధారణం కంటే ఒక్క డిగ్రీ ఎక్కువ ఉష్ణోగ్రత నమోదైన ఆ ప్రభావం మనపై కచ్చితంగా పడుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా గర్భిణులపై అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా కూడా దుష్ప్రభావం ఉంటుంది. గర్భిణిగా ఉన్నప్పుడే కాదు, ప్రసవం తర్వాత కూడా డిహైడ్రేషన్, కండ రాలు పట్టేయడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ ప్రభావం కడుపులో పెరుగుతున్న శిశువుపై కూడా ఉంటుంది. ముందస్తు జననాలకు కారణం అవుతుంది. వాయు కాలుష్యంలోని కార్బన్ డైయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ తదితర ప్రమాదకరమైన వాయువులే కాకుండా పది మైక్రో మీటర్ కంటే తక్కువ పరిమాణం ఉన్న ధూళికణాలు వంటివి కూడా గర్భిణులకు సమస్యలు కలగజేస్తాయి. అధిక రక్తపోటు, మధుమేహం ఆసుపత్రుల్లో చేరాల్సి రావడం, తొలి మూడు నెలల్లోనే గర్భస్రావం, తల్లికి తీవ్ర అనారోగ్యం, తల్లి మరణం మృత శిశువు లేదా ముందస్తు జననం తక్కువ బరువుతో, అవయవ లోపాలతో పుట్టడం వంటి సమస్యలు ఎదురవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మానవజాతి సృష్టికర్తలైన గర్భిణుల ఆరోగ్యం బాగుంటేనే భావితరం ఆరోగ్యవంతంగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్రాల పాలకులు సమస్యల మూ లాల్లోకి వెళ్లి పరిష్కారం కోసం తక్షణం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఆరోగ్య భారతం నిర్మితమవుతుంది.

## డోన్ లో గురుపూర్ణిమ సందర్బంగా గురువుగారికీ పాద పూజ చేసిన బీజేపీ నాయకులు

- గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ఎగురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః



మన గళండోన్ అజ్ఞానం అనే చీకటిని తొలగించి, జ్ఞానం అనే వెలుగును ప్రసాదించే గురువులకు పాదాభివందనం. మన జీవితాన్ని సరైన మార్గంలో నడిపించి, మనకు స్ఫూర్తినిచ్చే, మార్గదర్శకులకు, గురుపూర్ణిమ సందర్భంగా హృదయ పూర్వకంగా భక్తి శ్రద్దల తో డోన్ లో గాయత్రి పీఠం నందు అవధాని శ్రీ శ్రీ శ్రీ గుండ్లూరి దత్తాత్రేయ శర్మ ని సేవించి పాద పూజ చేసి వారిని శాలువాతో సత్కారం చేసుకొని ప్రధమ పూజ్యుడు అయినా మహాగణపతి ఫొటో అందించి వారి ఆశీర్వదము తీసుకొన డోన్ బీజేపీ నాయకులు ఈ కార్యక్రమం లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి ,ఆర్మీ రామయ్య , రాజపురోహిత్ కమలేష్ ,ముదిరాజ్ లక్ష్మి నారాయణ్,ఉమ్మాజి రామచంద్ర నాయుడు, పోలా వెంకటేశ్వర్లు, హరి నాయుడు , బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ ఆరబోలు వీరేష్ బాబు మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


## విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రులు పాత్ర కీలకం



- జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్

మనగళం, పాణ్యం: విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రుల పాత్ర కీలకమని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ పేర్కొన్నారు. గురువారం పాణ్యం మండలంలోని బలపనూరు గ్రామం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు బడికి వెళ్లేలా పిల్లలను ప్రోత్సహించడమే కాకుండా వారి నైతిక, మానసిక వికాసానికి తోడ్పడాలని సూచించారు. విద్య అనేది పాఠ్యాంశాలతో పాటు విలువల బోధన కూడా కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, పౌష్టికాహార పదార్థాలను సమయానికి అందించాలని అధికారులకు సూచించారు. మంచి ఆహారమే ఆరోగ్యానికి బేస్ అని పేర్కొంటూ, పథకం నాణ్యతపై తల్లిదండ్రుల సహకారంతో పర్యవేక్షణ జరగాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తసీల్దార్, మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని నాశనం చేసిన వైసీపీ సర్కార్



ఎంపీ నాగరాజు

మనగళం,దేవనకొండ: గత వైసీపీ ప్రభుత్వం విద్యారంగాన్నినాశనం చేసిందని ఎంపీ బస్తిపాటి నాగరాజు విమర్శించారు. కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేసిందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకోచ్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఆలూరు నియోజకవర్గంలోని దేవనకొండ జెడ్పి హై స్కూల్ లో నిర్వహించిన మెగా పేరెంట్, టీచర్స్ సమావేశానికి ఎంపీ బస్తిపాటి నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. చదువు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించిన ఆయన సమాజంలో చదువుకున్న వారికే గౌరవ మర్యాదలు ఉంటాయన్నారు. అనంతరం ఆయన తల్లితండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీ నాగరాజు మాట్లాడుతూ కూటమి సర్కార్ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలాల్లో కార్పొరేట్ తరహాలో విద్యార్థులకు సౌకర్యాలు కలిపిస్తుందన్నారు. తల్లితండ్రులు సైతం ఎప్పటికప్పుడు తమ పిల్లలు చదువుల పై ఆరా తీస్తూ ఉండాలన్న ఎంపీ చదువుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసి రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, ఎంపీడివో జ్యోతి, ఎంఆర్ఓ రామాంజనేయులు, పాఠశాల ప్రిన్సిపాల్ నజీర్ అహమ్మద్, విద్యార్థులు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## 21న రెడ్డీస్ సంఘం ఆత్మీయ సమావేశం

మనగళం, కర్నూలు సిటీ: ఒంగోలు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆర్యవైశ్య భవనం పొట్టి శ్రీరాములు అతిథి గృహం, కర్నూల్ రోడ్డు మౌర్య హెూటల్ ఎదురుగా ఉన్నటువంటి ఫంక్షన్ హాల్ ఈ నెల21న ఒంగోలు జిల్లా రెడ్డీస్ సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు అనంతపురం జిల్లా బీరప్ప మ్యారేజ్ బ్యూరో నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. రెడ్డీస్ సంబంధాలు వివాహం కుదిరిస్తున్న మీడియేటర్స్ తప్పక హాజరు కావాలన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సమావేశం ఉంటుంది, దూర ప్రాంతాలు నుండే విచ్చేస్తున్న వారికి వసతులు కల్పిస్తున్నామన్నారు.

## ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయాలి

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ఎన్నికల్లో బీఎల్‌వోలు ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయాలని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెండోరోజు బీఎల్‌వోల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు.

- నేను సైతం ప్రభుత్వ పాఠశాలలో చదివాను.మంత్రి బిసి జనార్దన్ రెడ్డి




మన గళం కొలిమిగుండ్ల : చిన్నారుల భవిష్యత్తు కోసం బడివైపు అడుగు చేసే ప్రయత్నంలో భాగంగా మెగా పేరెంట్స్- టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ -టీచర్స్ మీటింగ్ కి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గురువారం హాజరయ్యారు. మంత్రికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉన్నతమైన విద్యా సౌకర్యాల కల్పించి, వారు మంచిగా విద్యాబుద్ధులు నేర్చుకోవాలనే తాపత్రాయం కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థలో సమూలు మార్పులు తీసుకురావాలనే సంకల్పంతో నారా లోకేష్ ఈ శాఖను ఛాలెంజ్ గా తీసుకోవడం జరిగింది. దేశంలోనే ఉన్నతంగా రాష్ట్రంలో విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలనే సంకల్పంతో ఆయన కృషి చేస్తున్నారు. కార్పొరేట్, ప్రవేట్ స్కూళ్లకు ధీటుగా నేడు ప్రభుత్వం పాఠశాలల్లో కూడా సీట్ల కోసం పోటీ పడే పరిస్థితి తీసుకొస్తాం. నేను సైతం బనగానపల్లెలో ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాను. నేడు ప్రభుత్వ పాఠశాలపై అవగాహనలేక పేరెంట్స్ కార్పొరేట్ స్కూళ్ల వెంటబడుతున్నారు. నేడు ఆర్ధిక స్థోమత ఉండి కూడా, ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకంతో ఇక్కడే తమ చిన్నారులకు విద్యనందిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, జూనియర్ కాలేజీలలో మెగా పెరెంట్ టీచర్ మీటింగ్ (%ూవీ%) 2.0 ను ఒక ఉత్సవంలా నిర్వహిస్తున్నాం. రెండో ఏడాది కూడా పండుగ వాతావరణంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఇతర భాగస్వాములతో ఈ సమావేశాన్ని పండుగలా నిర్వహిస్తున్నాం. దాదాపు 61 వేల విద్యా సంస్థల్లో 75 లక్షల మంది విద్యార్థులు, 3.32 లక్షల మంది ఉపాధ్యాయులు, 1.49 కోట్ల మంది తల్లిదండ్రులు, దాతలు మొత్తంగా 2.28 కోట్ల మంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం అరుదైన విషయం. చిన్నారుల చదువు పట్ల తల్లిదండ్రులకు అవగాహన, వారి అభిప్రాయాలు తీసుకోవడం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేశాం. తల్లిదండ్రులను పిల్లల పట్ల శ్రద్ధ పెట్టడంతో పాటు, వారు ఏం చేస్తున్నారో ఒక కంట కనిపెట్టాల్సిన బాధ్యత కూడా ఉంది. ప్రతి 3 నెలలకు ఒకసారి పిల్లల చదువులపై ఉపాధ్యాయులను కలిసి తెలుసుకుంటే మరింత మంచి ఫలితాలు వస్తాయి. మీ తల్లిదండ్రులు కష్టపడి, శ్రమటోడ్చి, మా పిల్లలు మాకంటే ఉన్నత స్థానాల్లో నిలవాలనే ఆలోచనతో చదివిస్తున్నారనే విషయం



విద్యార్థులు గుర్తించుకోవాలి. గత ప్రభుత్వంలో దాదాపు రూ. 3 లక్షల విలువ చేసే డ్రికింగ్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తే కనీసం 3 నెలల పాటు పనిచేయని దుస్థితి. పాఠశాలలో ప్రస్తుత పరిస్థితులు, ఉన్న సమస్యలపై ప్రధాన ఉపాధ్యాయులు, విద్యా కమిటీ ఛైర్మన్ లకు పూర్తి అవగాహన ఉండాలన్నరు. పాఠశాలలో ఉన్న సమస్యలపై ఒక సమగ్ర నివేదికను రూపోదించాలని మంత్రి ఆదేశించడం జరిగింది. గత ప్రభుత్వంలో నాడు %-% నేడు అంటూ ఊదర గొట్టి హడావుడి చేసిన వైసీపీ ప్రభుత్వం ఎక్కడి నిర్మాణాలు అక్కడ అర్ధాంతరం వదిలేసిన దుస్థితి. దీంతో రూ. 56 లక్షల నిధులు దుర్వినియోగం అయ్యే పరిస్థితి.నాడు 1.03 కోట్లతో భవన నిర్మాణం మొదలుపెట్టి, రూ. 56 లక్షల నిధుల కొరతతో మధ్యలో వదిలేస్తే, అవి శిథిలాలుగా మారిపోయిన పరిస్థితి. నాడు కొలిమిగుండ్ల ప్రజలు ఈ అరాచకాలను చూసి, మా ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి, ఆశీర్వదించారు. పాఠశాలల్లో సమస్యలు, ఇబ్బందులుపై రేపు ప్రధానోపాధ్యాయులతో నిర్వహించే సమావేశానికి పనులు ప్రారంభించి మధ్యలో నిలిచిపోయినవి. మనం పరిష్కరించగలిన సమస్యలు వంటి అంశాలను సమగ్ర వివరాలతో తన వద్దకు తీసుకువస్తే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. స్కూళ్లో మౌలిక సదుపాయాల కల్పనలో ఉన్న ఇబ్బందులను తన దృష్టికి తీసుకొస్తే ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, విద్యార్థులకు మంచి సౌకర్యాలు కలిపిస్తామన్నారు. గతంలో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన భవనాలను పూర్తి చేసి, డైనింగ్ హాల్ గా మార్చుకోవడానికి వీలుపడుతుందా లేదంటే ల్యాబ్ ల కోసంవినియోగించుకోవచ్చా అనేది పరిశీలించాలన్నది. డ్రికింగ్ వాటర్ ప్లాంట్ మరమ్మతుల పనులను తన సొంత నిధులతో వారం రోజుల్లోపు చేయిస్తానని, అప్పటి వాటర్ ప్లాంట్ పనిచేయకపోతే, కొత్త డ్రికింగ్ వాటర్ ప్లాంట్ తానే ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత సౌకర్యాలతో విద్యార్థుల చదువుకోవాలనే తాపత్రయంతోనే త్వరితగతిన అభివృద్ధి చర్యలు చేపడుతున్నామన్నరు. కాబట్టి విద్యార్థులు సైతం బనగానపల్లె నియోజకవర్గంలోనే పాఠశాల నెంబర్ 1 స్థానంలో ఉండేలా కష్టపడి చదువుకుని, స్కూల్ కి, తల్లిదండ్రుల కి, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేసినారు.

## అకస్మాత్తుగా తనిఖీ చేసిన శ్రీశైలం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మదన్ కుమార్



మనగళం : సున్నిపెంట, నంద్యాల జిల్లా సున్నిపెంట అటవీ శాఖ తనిఖీలు..ప్లాస్టిక్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ స్వాధీనం శ్రీశైలం ప్రాజెక్ట్ లో పలు దుకాణాల్లో అటవీ శాఖ అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సెక్షన్ ఆఫీసర్ మదన్ కుమార్ నేతృత్వంలో సిబ్బంది దుకాణాల్లో తనిఖీలు చేసే ప్లాస్టిక్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. వెస్టన్ కాలనీలోని కిరాణా దుకాణంలో 1 లీటర్ వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. పలుమార్లు నోటీసులు ఇచ్చిన దుకాణదారులు స్పందించకపోవడంతో తనిఖీలు చేపట్టినట్టు అటవీ శాఖ అధికారులు తెలిపారు.ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు.

## సున్నిపెంట సాయిబాబా ఆలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





మనగలం :, శ్రీశైల మండల కేంద్రమైన సున్నిపెంటలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా భక్తుల అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేకువజామున నుంచే సాయినాధునికి ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించుకొని మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు కూనపులి భాస్కరరావు, పలువురు భక్తులు పాల్గొన్నారు

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (09.07.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## శ్రీ శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో సంప్రదాయబద్ధంగా శాకంభరీ ఉత్సవం

మనగళం శ్రీశైలం : ఆషాఢపౌర్ణమిని పురస్కరించుకుని ఈ రోజు (10.07.2025) శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి శాకంభరీ ఉత్సవం నిర్వహించబడింది. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆకుకూరలు, కూరగాయలు, వివిధ రకాల ఫలాలతో శ్రీ భ్రమరాంబాదేవివారిమూలమూర్తికి, ఉత్సవమూర్తికి, ఆలయప్రాంగణంలోని రాజరాజేశ్వరి అమ్మవారికి, అన్నపూర్ణాదేవి అమ్మవారికి, గ్రామదేవత అంకాళమ్మ అమ్మవారికి శాకాలంకరణ, ఉత్సవసంబంధి పూజాదికాలు జరిపించబడ్డాయి. ఉత్సవంలోభాగంగానే అమ్మవారి ఆలయప్రాంగణాన్ని కూరగాయలతో అలంకరించడం జరిగింది. పలురకాల ఆకుకూరలు, ఇందుకోసం అవసరమైన ఇందుకోసం అవసరమైన సుమారు 3,000 కేజీలకు పైగా వివిధ రకాల కూరగాయలు, సుమారు 100 గుమ్మడికాయలు, 2000లకు పైగా నిమ్మకాయలు, వివిధ రకాల 600 ఆకు కూరల కట్టలు వివిధ రకాల ఫలాలను తెప్పించడం జరిగింది. వంగ, బెండ, దొండ, కాకర, చిక్కుడు, గోరుచిక్కుడు, మునగ, సొర, బీర, గుమ్మడి, బంగాళదుంప, కందదుంప, క్యాప్సికమ్ (బెంగుళూరు మిరప), క్యాబేజీ, బీన్స్, క్యారెట్, అరటి మొదలైన పలు రకాల కూరగాయలు, తోటకూర, పాలకూర, మెంతికూర, చుక్కకూర మొదలైన పలురకాల ఆకుకూరలు, పుదిన, కరివేపాకు, కొత్తిమీర లాంటి సుగంధ పత్రాలు, కమల, బత్తాయి, ద్రాక్ష, ఆపిల్, అరటి, పైనాపిల్ మొదలైన పలురకాల ఫలాలు, నిమ్మకాయలు, బాదంకాయలు మొదలైన వాటిని ఈఉత్సవానికై తెప్పించడం జరిగింది. కాగా ఈ ఉత్సవంలో భాగంగా ఆగమశాస్త్రానుసారంగా శ్రీభ్రమరాంబాదేవివారికి ఉత్సవ సంబంధి పూజాదికాలు జరిపించబడ్డాయి. కార్యక్రమములో ముందుగా అర్చకస్వాములు, వేదపండితులు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ ఉత్సవ సంకల్పాన్ని పఠించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, అతివృష్టి, అనావృష్టి నివారించబడాలని, అగ్నిప్రమాదాలు, వాహనప్రమాదాలు మొదలైనవి నిరోధించబడాలని, జనులందరు సుఖసంతోషాలతో ఉండాలని ఈ సంకల్పములో చెప్పబడింది. తరువాత ఉత్సవాలు నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ జరిపించబడింది. ఉత్సవంలో భాగంగానే శాకంభరీగా అలంకరించబడిన అమ్మవారిఉత్సవమూర్తికి కూడా విశేషంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. కాగా పూర్వం హిరణ్యాక్షుని వంశానికి చెందిన దుర్గముడు అనే రాక్షసుడు తన తపశ్శక్తితో వేదాలను అంతర్ధానం చేశాడు. దాంతో యజ్ఞయాగాదులు నిలిచిపోయాయి. ఈ కారణంగా కరువుకాటకాలతో తీవ్రక్షామం ఏర్పడింది. అప్పుడు మహర్షులందరూ ఆదిపరాశక్తిని గురించి తపస్సు చేశారు. ఆ తపస్సుకు పరాశక్తి ప్రసన్నురాలై లోకరక్షణకోసం దుర్గముడిని సంహరించి, వేదాలను రక్షించి వైదిక కర్మలను పునరుద్ధరింపజేసింది. ఈ సందర్భంలోనే జగన్మాత తన నుండి వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, ఫలాలు మొదలైన శాకాలను సృష్టించి క్షామాన్ని నివారించింది. ఆ విధంగా అవతరించిన అమ్మవారి స్వరూపమే శాకంభరీదేవి. కాగా ఆషాఢపౌర్ణమిరోజున అమ్మవారిని శాకాలతో అర్చించడం వలన అతివృష్టి, అనావృష్టి నివారించబడి, సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పాడిపంటలు బాగాపండుతాయని, కరువుకాటకాలు నివారించబడుతాయని



పురాణాలు చెబుతున్నాయి. అందుకే లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ ప్రతిసంవత్సరం ఆగమ శాస్త్రోక్తంగా అమ్మవారికి ఈ కైంకర్యాన్ని జరిపించడం జరుగుతోంది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ఉభయదేవాలయాల ప్రధానార్చకులు, పలువురు అర్చకస్వాములు, వేదపండితులు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (10.07.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజనగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## శ్రీశైల మల్లికార్జునుడికి భ్రమరాంబ దేవికి ఊయల సేవ

మనగళం శ్రీశైలం : ఈ రోజు (10.07.2025) నిర్వహించనున్నది. పౌర్ణమి సందర్భంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవను ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయల సేవ జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చన జరిపించబడుతాయి. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.



## గురుపౌర్ణమి విశేషపూజలు


మనగళం శ్రీశైలం : ఈ రోజు ( 10.07.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని అక్కమహాదేవి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్ద దక్షిణామూర్తిస్వామివారికి మరియు వ్యాసమహర్షికి విశేషపూజలు జరిపించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముందుగా పూజా సంకల్పం పఠించబడింది. తరువాత మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత దక్షిణామూర్తి మరియు వ్యాసమహర్షి చిత్రపటాలకు షోడశోపచార పూజలు జరిపించబడ్డాయి. కాగా ఒకేరాశిగా ఉన్న వేదాన్ని నాలుగు విభాగాలుగా చేసి లోకానికి అందించిన వ్యాసమహర్షి కారణజన్ముడు. వ్యాసమహర్షి అసలు పేరు కృష్ణద్వైపాయనుడు" వేదాలను నాలుగు విభాగాలుగా విభజించి లోకానికి అందించిన కారణంగా ఆయనకు వేదవ్యాసుడు అనే పేరు ప్రసిద్ధమైంది. మంత్రరూపంలో ఉన్న వేదాలయొక్క పరమార్థాన్ని గ్రహించలేని సామాన్యులకోసం వ్యాసమహర్షి మహాభారతాన్ని కూడా రచించాడు. అందువలననే మహాభారత గ్రంథం పంచమవేదంగా పేరొందింది. అదేవిధంగా లోకోద్ధరణ కోసం వ్యాసమహర్షి పద్దెనిమిది పురాణాలను కూడా రచించాడు. లోకంలో ఉండే ప్రతీ విషయాన్ని కూడా వ్యాసమహర్షి తన సాహిత్యంలో పేర్కొన్నాడని చెబుతారు. అందుకే ఆయన చెప్పని విషయాలు ఏవీ లోకంలో కనబడవనే భావన ఎంతో ప్రసిద్ధం. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, అర్చకస్వాములు, వేదపండితులు తదితర సిబ్బంది పాల్గొన్నారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఈ రోజు ( 10.07.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని అక్కమహాదేవి



హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్ద దక్షిణామూర్తిస్వామివారికి మరియు వ్యాసమహర్షికి విశేషపూజలు జరిపించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముందుగా పూజా సంకల్పం పఠించబడింది. తరువాత మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత దక్షిణామూర్తి మరియు వ్యాసమహర్షి చిత్రపటాలకు షోడశోపచార పూజలు జరిపించబడ్డాయి. కాగా ఒకేరాశిగా ఉన్న వేదాన్ని నాలుగు విభాగాలుగా చేసి లోకానికి అందించిన వ్యాసమహర్షి కారణజన్ముడు. వ్యాసమహర్షి అసలు పేరు కృష్ణద్వైపాయనుడు" వేదాలను నాలుగు విభాగాలుగా విభజించి లోకానికి అందించిన కారణంగా ఆయనకు వేదవ్యాసుడు అనే పేరు ప్రసిద్ధమైంది. మంత్రరూపంలో ఉన్న వేదాలయొక్క పరమార్థాన్ని గ్రహించలేని సామాన్యులకోసం వ్యాసమహర్షి మహాభారతాన్ని కూడా రచించాడు. అందువలననే మహాభారత గ్రంథం పంచమవేదంగా పేరొందింది. అదేవిధంగా లోకోద్ధరణ కోసం వ్యాసమహర్షి పద్దెనిమిది పురాణాలను కూడా రచించాడు. లోకంలో ఉండే ప్రతీ విషయాన్ని కూడా వ్యాసమహర్షి తన సాహిత్యంలో పేర్కొన్నాడని చెబుతారు. అందుకే ఆయన చెప్పని విషయాలు ఏవీ లోకంలో కనబడవనే భావన ఎంతో ప్రసిద్ధం. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, అర్చకస్వాములు, వేదపండితులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (09.07.2025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.



## పారిశుద్ధ్య కార్యక్రమం



మనగళం శ్రీశైలం : స్వచ్ఛ ఆంధ్ర సేవా కార్యక్రమములో భాగంగా ఈరోజు (10.07.2025) క్షేత్ర పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. ప్రతీ గురువారము క్షేత్రపరిధిలో ఈ విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది. ఈ రోజు జరిగిన స్వచ్ఛాంధ్ర సేవాకార్యక్రమములో భాగంగా పంచమఠాల వద్ద ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేయడం జరిగింది. కార్యక్రమములో ముందుగా అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. కార్యక్రమములో భాగంగా ప్రధానవీధి, ఘంటామఠం, భీమశంకరమఠం, రుద్రాక్షమఠం, విభూతిమఠం, సారంగధరమఠం తదితర చోట్ల పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఈ మఠాల పరిసరాలలో పిచ్చిమొక్కలు, పొదలు తొలగించబడ్డాయి. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా దేవస్థానం యూనిట్ అధికారులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులను కేటాయించడం ఈ రోజు జరిగిన పారిశుద్ధ్య కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ మౌనస్వామి పీఠాధిపతులు గురువులు పూజ్యులు శ్రీశ్రీశ్రీ శివ స్వామి గారిని భారతీయ జనతా పార్టీ వారిచే సత్కరించడం జరిగినది





మనగళం శ్రీశైలం : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మేరకు, నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు అన్న గారి సూచన మేరకు ఈ రోజు "గురు పౌర్ణమి" సందర్భంగా స్థానిక శ్రీశైలం నందు గల శ్రీశ్రీశ్రీ మౌనస్వామి పీఠాధిపతులు గురు పూజ్యులు శ్రీశ్రీశ్రీ శివ స్వామి గారిని, అలాగే చందు స్వామి మరియు శ్రీనివాసమూర్తి గార్లను సత్కరించి,ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. సేవే లక్ష్యంగా కరోనా సమయంలో సైతం మౌన స్వామి ఆశ్రమం వారు అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా పంపిణీ చేసిన విధానాన్ని ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చదువుల శ్రీను గారు కొనియాడారు. శివ స్వామి గారు మాట్లాడుతూ శ్రీశైలంలో గత రెండు సంవత్సర కాలం నుండి శాఖ ఏర్పాటు చేసి, పార్టీకి క్రమశిక్షణ,నిబద్ధతతో పని చేస్తూ,ఎన్నడూ లేని విధంగా శ్రీశైలంలో హిందుత్వ వాతావరణాన్ని తయారు చేసిన తీరును,కృషిని అభినందిస్తూ అందరికీ హృదయపూర్వక ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కాంచనం వెంకటేశ్వర్లు(బాబు),మండల ప్రధాన కార్యదర్శి బోయ మల్లికార్జున, మండల కార్యదర్శులు చంద్రకళ, గోదా ఆనంద్,గణేష్ మల్లికార్జున,మండల కోశాధికారి చిత్రాల శివసాయి మరి ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు

# పల్లకీ ఉత్సవం



మనగళం శ్రీశైలం : ఈ రోజు (10.07.2025) పౌర్ణమి సందర్భంగా శ్రీ స్వామిఅమ్మ వార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించనున్నది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

# ఘనంగా ఆత్మీయ సమ్మేళనం



మనగళం, కర్నూలు సిటీ: కాకినాడ టౌన్ లోని వారాహి బెస్ట్ మ్యారేజ్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ వెనుక భాగము గాంధీ భవన్ నందు మ్యారేజ్ బ్యూరోస్ అసోసియేషన్స్ మీడియేటర్స్ ఆత్మీయ సమావేశం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మీడియేటర్లను అతిథులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వారాహి అసోసియేషన్ నేతలు మీడియేటర్స్, గట్టి సత్యనారాయణ, బిజెపి సిటీ కన్వీనర్ కాకినాడ, చింత చిట్టిబాబు ఆంధ్ర రాష్ట్ర వారాహి న్యాయ సలహాదారులు, దొడ్డి వీరేంద్ర బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 28వ వార్డ్ బిజెపి ఇన్చార్జి, సుంకర అన్నపూర్ణ ఆంధ్ర రాష్ట్ర వారాహి అధ్యక్షురాలు, చాపల కృష్ణ ఆంధ్ర రాష్ట్ర వారాహి వైస్ ప్రెసిడెంట్, శ్రీ పర్తి విజయలక్ష్మి రాష్ట్ర సెక్రెటరీ, అయ్య గారి రామ్మూర్తి రాష్ట్ర గౌరవ సలహాదారులు, మాగంటి సురేష్ రాష్ట్ర వారాహి గౌరవ సలహాదారులు, శనగల బాలాజీ రావు ఆంధ్ర తెలంగాణ వారాహి ప్రచార కమిటీ చైర్మన్, విజయ్ కుమార్ రాష్ట్ర వారాహి కోర్ కమిటీ చైర్మన్, ఏడాది రాజు రాష్ట్ర కోర్ కమిటీ వైస్ చైర్మన్, బేత జగదీశ్వరి రాష్ట్ర రికవరీ కమిటీ వైస్ చైర్మన్, కొరుప్రోలు శ్రీనివాస్ వారాహి కాకినాడ జిల్లా ప్రెసిడెంట్, బత్తెన పద్మావతి కాకినాడ జిల్లా మహిళా చైర్మన్, దొడ్ల బాబ్జి వారాహి కాకినాడ జిల్లా వైస్ ప్రెసిడెంట్, రెడ్డి మంగ కాకినాడ జిల్లా సెక్రెటరీ, ఇంజరపు నాగమణి కాకినాడ జిల్లా జాయింట్ సెక్రెటరీ, గొర్ల మంగ, సత్యనారాయణ, వాసు, వారాహి కాకినాడ జిల్లా సభ్యులు, తుట్ట లక్ష్మి, వారాహి తూర్పుగోదావరి జిల్లా ప్రెసిడెంట్ శ్రీ నాలం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదోనిలో మెగా పేరెంట్స్ డే.....





మనగళం, కర్నూల్: మెగా పేరెంట్స్ డే సందర్భంగా మండిగిరి ఎంపీయుపి మరియు జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ప్రభుత్వ బాలికల ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులతో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి మరియు ఆదోని మాజీ టిడిపి ఇన్చార్జ్ గౌరవనీయులైన శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ...... ఆదోని నియోజకవర్గానికి చెందిన మండగిరి ఎంపీయూపీ, జెడ్పీ హై స్కూల్లో మరియు ప్రభుత్వ బాలికల ఇంటర్మీడియట్ కళాశాలలో పేరెంట్స్ డే సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి మరియు ఆదోని మాజీ టిడిపి ఇన్చార్జ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, మన భవిష్యత్తుకు బలమైన ఆయుధం. కష్టపడితే ఏదైనా సాధ్యమే. మన గ్రామాల నుంచే డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్‌లు రావాలి" అని ప్రోత్సహించారు. అలాగే, తల్లిదండ్రులకు మంచి విద్యను అందించడంలో భాగస్వాములై ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, టిడిపి నాయకులు మైనార్టీ సీనియర్ నాయకులు షాదిక్వలి చిరంజీవి గణేష్ సుంకయ్య లక్ష్మీనారాయణ, స్థానిక పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంధనం వేసుకుంటున్నారా?

మనగళం, ఎందుకంటే పెట్రోల్, డీజిల్‌లో కల్తీ కేసులు చాలా వెలుగులోకి వచ్చాయి. మీరు మీ కారులో కల్తీ పెట్రోల్-డీజిల్ ఉపయోగిస్తే, ఇంజిన్ జీవితకాలం తగ్గిపోతుంది. ఇతర భాగాలు కూడా ప్రతికూలంగా ప్రభావితమవుతాయి. ఈ రోజుల్లో చాలా బంకుల్లో పెట్రోల్, డీజిల్ కల్తీ జరుగుతుంది. కల్తీపై వాహనదారులు ఆందోళనకు దిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఏదైనా వాహనం ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడానికి అనేక విషయాలను జాగ్రత్తగా చూసుకోవాలి. లేకుంటే ఖర్చులు బాగా పెరిగిపోయే ప్రమాదముంది. వీటిలో ఒకటి పెట్రోల్-డీజిల్. వాహనాలు పెట్రోల్, డీజిల్ శక్తితో మాత్రమే నడుస్తాయి. అందువల్ల మీరు మీ కారులో గానీ, బైక్‌లో గానీ బంకుల్లో పెట్రోల్-డీజిల్ వేసుకునేటప్పుడు కొన్ని విషయలను తెలుసుకోవడం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. ఎందుకంటే పెట్రోల్, డీజిల్‌లో కల్తీ కేసులు చాలా వెలుగులోకి వచ్చాయి. లేకుంటే ఖర్చులు బాగా పెరిగిపోయే ప్రమాదముంది. వీటిలో ఒకటి పెట్రోల్-డీజిల్. వాహనాలు పెట్రోల్, డీజిల్ శక్తితో మాత్రమే నడుస్తాయి. అందువల్ల మీరు మీ కారులో గానీ, బైక్‌లో గానీ బంకుల్లో పెట్రోల్-డీజిల్ వేసుకునేటప్పుడు కొన్ని విషయలను తెలుసుకోవడం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. ఎందుకంటే పెట్రోల్, డీజిల్‌లో కల్తీ కేసులు చాలా వెలుగులోకి వచ్చాయి. మీరు మీ కారులో కల్తీ పెట్రోల్-డీజిల్ ఉపయోగిస్తే, ఇంజిన్ జీవితకాలం తగ్గిపోతుంది. ఇతర భాగాలు కూడా ప్రతికూలంగా ప్రభావితమవుతాయి. అందువల్ల ఇంధన బంకులో పెట్రోల్-డీజిల్ నింపేటప్పుడు కొన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యమంటున్నారు టెక్ నిపుణులు. అనేక ఇంధన బంకులలో లాభాల కోసం పెట్రోల్, డీజిల్‌ను కల్తీ చేస్తున్నారు. దీనివల్ల వినియోగదారులకు నష్టం వాటిల్లుతోంది. ఇంధన కేంద్రాలు చౌకైన, సులభంగా లభించే ద్రవాన్ని కలిపి పెట్రోల్, డీజిల్ పరిమాణాన్ని పెంచుతాయి. పెట్రోల్లో ఏం కలుపుతారు?: సాధారణంగా నాఫ్తాను పెట్రోల్‌లో కలుపుతారు. నాఫ్తా ఒక పెట్రోకెమికల్, పెట్రోల్ లాగా కనిపిస్తుంది. అయితే, దాని ధర తక్కువగా ఉంటుంది. అందుకే దానిని పెట్రోల్‌లో కలిపి అమ్ముతారు. ఇది కాకుండా కిరోసిన్ నూనెను కూడా పెట్రోల్‌లో కలిపి అమ్ముతారు. ద్రావకాలు, పారిశ్రామిక ఆల్కహాల్ కూడా పెట్రోల్‌లో కలుపుతారు. ఇవన్నీ పెట్రోల్‌లో కలుపుతారు. మీరు మీ కారులో ఈ రకమైన పెట్రోల్ నింపితే అది ఇంజిన్‌పై చెడు ప్రభావాన్ని చూపుతుంది. దాని పనితీరు కూడా క్షీణిస్తుంది. అలాగే పెట్రోల్ బంకుల్లో ఇంధన తక్కువ వస్తుంటుంది.



# ఈ బ్యాంకుల్లో మినిమమ్ బ్యాలెన్స్ అవసరం లేదు..


మనగళం, ఈ రోజులలో ప్రతి ఒక్కరికి బ్యాంకు అకౌంట్ ఉంటుంది. కానీ అకౌంట్ ఉన్నప్పటికీ ఓ సమస్య ఉంది. అదే మినిమమ్ బ్యాలెన్స్. అకౌంట్లో ఎప్పుడు కూడా కనీస మొత్తం ఉంచాల్సిందే. లేకుండా భారీ పెనాల్టీ ఛార్జీలు చెల్లించక తప్పదు. ఈ నిబంధన వల్ల చాలా మందికి సమస్యగా మారింది. బ్యాంకులు విధిస్తున్న ఈ నిమిమమ్ బ్యాలెన్స్ నిబంధనల వల్ల మధ్య తరగతి ప్రజలకు ఇబ్బందిగా మారిపోయింది. చిన్నపాటి పనులు చేసుకుంటూ జీవనం వెళ్లదీస్తున్న వారికి ఇదో సమస్యగా మారిపోయింది. కానీ ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల కారణంగా సామాన్యులకు ఉపశమనం కలుగుతోంది. 1. బ్యాంక్ ఆఫ్ బరోడా: ఈ బ్యాంకు ఈ నెల అంటే జూలై 1 ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ ఉంచాల్సిన అవసరం లేదు. సేవింగ్స్ అకౌంట్లో జీరో బ్యాలెన్స్ ఉన్నప్పటికీ ఎలాంటి ఛార్జీలు ఉండవని బ్యాంకు స్పష్టం చేసింది. అన్ని పొదుపు ఖాతాలపై కనీస బ్యాలెన్స్ షరతులను ఎత్తివేసింది. అంటే అన్ని సేవింగ్ ఖాతాలపై విధించే ఛార్జీని బ్యాంక్ ఆఫ్ బరోడా రద్దు చేసింది. కానీ ప్రీమియం సేవింగ్ ఖాతా స్కీమ్‌లపై మాత్రం ఈ ఛార్జీని రద్దు చేయలేదు. 2. కెనరా బ్యాంక్: ఈ బ్యాంకు కూడా అంతే ఈ ఏడాది మే నెల నుంచి అన్ని పొదుపు ఖాతాలపై కనీస బ్యాలెన్స్ నిబంధన ఎత్తివేసింది. వీటిలో శాలరీ అకౌంట్లు, ఎన్ఆర్ఐ అకౌంట్లు కూడా ఉన్నాయి. 3. ఇండియన్ బ్యాంక్: ఇక ఇండియన్ బ్యాంక్ కూడా అదే బాటలో నడుస్తోంది. ఇందులో సేవింగ్స్ అకౌంట్ ఉన్న వారికి ఉపశమనం కలిగించింది. మినిమమ్ బ్యాలెన్స్ నిబంధనలు ఎత్తివేసింది. అంటే అకౌంట్లో జీరో బ్యాలెన్స్ ఉన్నా ఎలాంటి ఛార్జీలు వేయదు. ఈ నిబంధనల జూలై 7 నుంచి అన్ని రకాల సేవింగ్ ఖాతాలపై కనీస బ్యాలెన్స్ ఛార్జీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. 4. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: ఇక అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు అయిన ఎస్‌బీఐ కూడా 2020 నుంచి మినిమమ్ బ్యాలెన్స్ రూల్స్‌ను ఎత్తివేసింది. పొదుపు ఖాతాలో కనీస బ్యాలెన్స్ లేనప్పటికీ ఎలాంటి ఛార్జీలు వేయదు. దీంతో లక్షలాది మందికి ఉపశమనం కలిగించే విషయమనే చెప్పాలి. అంటే, ఇప్పుడు సేవింగ్ ఖాతాలో కనీస బ్యాలెన్స్ లేకపోయినా బ్యాంకు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయదు. 5. పంజాబ్ నేషనల్ బ్యాంక్: ఈ బ్యాంకులో అన్ని రకాల సేవింగ్ ఖాతాలపై కనీస బ్యాలెన్స్‌పై విధించే నిబంధనను ఎత్తివేసింది. ఈ బ్యాంకు ఖాతాలో జీరో బ్యాలెన్స్ ఉన్నా ఎలాంటి ఛార్జీలు విధించదు. 6. బ్యాంక్ ఆఫ్ ఇండియా: ఈ బ్యాంకు కూడా కనీస బ్యాంకు నియమాన్ని ఎత్తివేసింది. సేవింగ్ ఖాతాలకు కస్టమర్ల నుంచి ఎటువంటి ఛార్జీలు వసూలు చేయకూడదని బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా నిర్ణయించింది. దీని ప్రకారం మారుతున్న మార్కెట్ పరిస్థితులు, ఆర్థిక సౌలభ్యాన్ని పెంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# 50 శాతం సుంకాలతో బ్రెజిల్‌పై అమెరికా రివెంజ్..



మనగళం, రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా. ట్రంప్ రాజా తలచుకుంటే సుంకాలకు కరువా. టారిఫ్‌ల కొరడాతో ఛెళ్లుఛెళ్లుమని బాదేస్తున్న అమెరికా అధ్యక్షుడు.. బ్రెజిల్‌కి బంపరాఫర్ ఇచ్చారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమిచ్చిన ఆ దేశంపై 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా. ట్రంప్ రాజా తలచుకుంటే సుంకాలకు కరువా. టారిఫ్‌ల కొరడాతో ఛెళ్లుఛెళ్లుమని బాదేస్తున్న అమెరికా అధ్యక్షుడు.. బ్రెజిల్‌కి బంపరాఫర్ ఇచ్చారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమిచ్చిన ఆ దేశంపై 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. మీటింగ్ పెట్టినందుకు, తనను తిట్టినందుకు పన్నులేశారంటే బాగోదుగా.. అందుకే మరో సాకు వెతుక్కున్నారు ట్రంప్. నవ్విపోదురుగాక అన్నట్లే ఉంది ట్రంప్ వ్యవహారం. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోని వేధిస్తున్నారనే ఆరోపణలతో ఆ దేశంపై 50 శాతం సుంకం విధించారు. ఈమధ్యే అమెరికా విధానాలను వ్యతిరేకించే బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనంగా 10 శాతం అదనపు సుంకం విధిస్తానని ట్రంప్ హెచ్చరించారు. దీనికి బ్రెజిల్ ప్రెసిడెంట్ సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. ఈ ప్రపంచానికి చక్రవర్తి అవసరం లేదంటూ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా గట్టి కౌంటర్ ఇచ్చారు. దీంతో ట్రంప్ ఇగో హర్ట్ అయింది. బ్రెజిల్‌పై విధించిన 50 శాతం సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు అమెరికా అధ్యక్షుడు. స్వేచ్ఛా ఎన్నికలపై బ్రెజిల్ దాడులు చేస్తోందని ఆరోపించిన ట్రంప్.. దీనికి ప్రతీకారం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. బోల్సోనారోపై జరుగుతున్న విచారణని నిలిపివేయాలని డిమాండ్‌చేశారు. బ్రెజిల్ వాణిజ్య విధానాలపై ఎంక్వయిరీ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. అయితే కెనడా తర్వాత అమెరికాకు అతిపెద్ద ఉక్కు ఎగుమతిదారుగా ఉన్న బ్రెజిల్.. ట్రంప్ చర్యలను చట్టపరంగానే ఎదుర్కుంటామంటోంది. మరోవైపు.. బ్రెజిల్‌లోని యూఎస్ రాయబార కార్యాలయం బోల్సోనారోకు మద్దతు ప్రకటించింది. బోల్సోనారో, ఆయన కుటుంబసభ్యులు అమెరికాకు బలమైన భాగస్వాములని ఓ ప్రకటన విడుదల చేసింది. వారిపై, ఆయన అనుచరులపై జరుగుతున్న రాజకీయ హింస సిగ్గు చేటని, ప్రజాస్వామ్య సంప్రదాయాలను అగౌరవపరచడమేనని విమర్శించింది. దీన్ని బ్రెజిల్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ ప్రకటనపై విచారణకు రావాలని యూఎస్ రాయబారిని ఆదేశించింది. 2020లో బ్రెజిల్‌లో జరిగిన ఎన్నికల్లో బోల్సోనారో ఓడిపోయారు. ఆ సమయంలో దేశంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో ఆయన పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మాజీ అధ్యక్షుడితో పాటు మరో 33 మందిపై అభియోగాలు నమోదయ్యాయి. అక్కడి సుప్రీంకోర్టు ప్యానెల్‌లో జరుగుతున్న విచారణలో కుట్ర నిజమని తేలితే శిక్ష పడుతుంది.

## బాలీవుడ్ పతనాన్ని చూసి జాగ్రత్త పడాలి



మనగళం, ఇప్పుడు జరుగుతున్నది బాగుంది కదా, టెన్షన్ ఎందుకనే ధోరణి పరిశ్రమలో బాగా పెరిగిపోయింది. దీని వల్ల క్వాలిటీ తగ్గిపోయి, ప్యాన్ ఇండియా మోజులో పడి విలువైన టైంని వృథా చేసుకోవడంతో పాటు దారుణమైన డిజాస్టర్లు చవి చూస్తున్న హీరోలు అంతకంతా పెరుగుతూ పోతున్నారు. దీనికి చిన్నా పెద్దా తేడా లేదు. దిల్ రాజు లాంటి అగ్ర నిర్మాతలు ఈ విషయంగా చెబుతున్న కొన్ని కఠిన వాస్తవాలు ఆలోచింపజేసేలా ఉన్నాయి. బాలీవుడ్ పతనాన్ని చూసి మనం జాగ్రత్త పడటం లేదని, మార్కెట్ కిందకు వెళ్లిపోవడాన్ని గుర్తించకపోతే భవిష్యత్ పరిణామాలు తీవ్రంగా ఉంటాయనే సూచన ఒక ఇంటర్వ్యూలో చేశారు. ఆయన చెప్పింది అక్షరాలా నిజం. ఎందుకంటే ఇదే దిల్ రాజు సంక్రాంతికి వస్తున్నాం రూపంలో ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ సాధించారు. కానీ కేవలం ఆరు నెలల కాలంలో గేమ్ ఛేంజర్, తమ్ముడు రూపంలో తీవ్ర నష్టాలు తెచ్చిన సినిమాలు ఇచ్చారు. విక్రమ్ తో కమల్ హాసన్ కంబ్యాక్ అయ్యారు, ఇక తిరుగు లేదని భావించిన వారు ఇండియన్ 2, థగ్ లైఫ్ ఫలితాలు చూశాక మాట్లాడలేదు. కూలీ క్రేజ్ రజనీకాంత్ వల్ల వచ్చిందనుకుంటే మరి లాల్ సలామ్ కు కనీస ఓపెనింగ్స్ ఎందుకు రాలేదు. మెగా 157ని ఎగబడి కొనేందుకు నెలకొన్న ఓటిటి పోటీ విశ్వంభరకు కనిపించలేదు. ఇలా చెప్పుకుంటూ బోలెడు ఉదాహరణలు ప్రత్యక్ష సాక్షాలుగా నిలుస్తాయి. బాలీవుడ్ ఒకప్పుడు గోల్డెన్ ఎరా చూసింది. మాస్, క్లాసు మెచ్చుకునే ఎన్నో గొప్ప క్లాసిక్స్ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఏడాది అయిదారు బ్లాక్ బస్టర్స్ ఇవ్వడమే గగనమైపోయింది. హారర్ జానర్ మీద మితిమీరి ఆధారపడుతూ కామన్ ఆడియన్స్ ని పట్టించుకోవడం మానేశారు.

## నో ట్రైలర్.. షాక్ ఇవ్వనున్న కూలీ ?



మనగళం, ఆగస్ట్ 14 విడుదల కాబోతున్న కూలి మీద అంచనాల గురించి మళ్ళీ చెప్పడానికేం లేదు. తమిళనాడు హిస్టరీలోనే అత్యంత పెద్ద ఓపెనింగ్ వస్తుందనే నమ్మకంతో బయ్యర్లు ఎగబడి కొంటున్నారని చెన్నై టాక్. పోటీలో వార్ 2 ఉన్నప్పటికీ రజనీకాంత్ మేనియా ముందు ఎవరైనా నిలవడం కష్టమేనని ఫ్యాన్స్ అభిప్రాయం. కోలీవుడ్ వెయ్యి కోట్ల కలను సాధ్యం చేయబోయే మొదటి సినిమాగా దీని మీద మాములు బజ్ లేదు. అయితే నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అభిమానులకు ఒక షాక్ ఇవ్వడానికి నిర్ణయం తీసుకుందని ఇన్ సైడ్ రిపోర్ట్. దాని ప్రకారం కూలి నుంచి ఎలాంటి టీజర్, ట్రైలర్ కానీ రావట. నేరుగా థియేటర్లలోనే చూడాలి. ప్రస్తుతం ఈ డెసిషన్ గురించి దర్శకుడు లోకేష్ కనగరాజ్ బృందం తర్జనభర్జనలు పడుతోందని సమాచారం. రజనీకాంత్, నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ లాంటి కాంబో చేతిలో ఉన్నప్పుడు ఎలాంటి వీడియో ప్రమోషన్ అవసరం లేదనేది సన్ అధినేతల అభిప్రాయమట. కానీ ఫ్యాన్స్ ఎగ్జైట్ మెంట్ ని కంట్రోల్ చేయడం చాలా కష్టం. ట్రైలర్ భోజనానికి ముందు పెట్టే సలాడ్ లాంటిది. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా సరే ఇది చాలా కీలకం. కానీ కూలికి అలా చేయాలని అనుకోవడం వెనుక ఆలోచన ఎవరిదో కానీ ఒకవేళ నిజమైతే మాత్రం రిలీజ్ డేట్ దగ్గర పడే కొద్దీ హైప్ ఎక్కడికో వెళ్ళిపోతుంది. దీనికి సంబంధించిన పూర్తి క్లారిటీ రావాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాలి. జూలై నెలాఖరున చెన్నై నెహ్రూ స్టేడియంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయబోతున్నారు. ఒకవేళ అక్కడ లాంచ్ చేస్తే సరే. లేదంటే ఇంక రాదనే అనుకోవాలి. ఆగస్ట్ 7 హైదరాబాద్ లో మరో వేడుక ప్లాన్ చేస్తున్నారని తెలిసింది.

## మహేష్ అభిమానులకు 'అతడు' టెన్షన్



మనగళం, సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు ఆగస్ట్ 9 గ్రాండ్ గా సెలెబ్రేట్ చేసుకునేందుకు ఫ్యాన్స్ రెడీ అవుతున్నారు. అతడు రీ రిలీజ్ ని అదే డేట్ కి ఫిక్స్ చేసుకోవడంతో ఖలేజా, పోకిరి రికార్డులు బద్దలు కావొచ్చనే నమ్మకంతో ఎదురు చూస్తున్నారు. బిజినెస్ పరంగా మంచి క్రేజ్ వచ్చింది. కనీసం వారం పది రోజులు సాలిడ్ రన్ దక్కుతుందనే కాన్ఫిడెన్స్ తో బయ్యర్లు పెద్ద రేట్లే ఆఫర్ చేశారట. అయితే అనౌన్స్ చేసిన నాటికి ఇప్పటికి పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయి. ఎవరూ బ్రేక్ చేయలేని మైలురాళ్ళు అతడు నమోదు చేస్తుందనుకుంటే ఇప్పుడు రకరకాల కారణాలు అడ్డుపడేలా ఉన్నాయి. అవేంటో చూద్దాం. జూలై 24 విడుదల కాబోతున్న హరిహర వీరమల్లుకు మెయిన్ సెంటర్స్ లో కనిష్టంగా మూడు వారాలకు సరిపడా థియేటర్ అగ్రిమెంట్లు జరుగుతున్నాయట. జూలై 31 రిలీజ్ కానున్న కింగ్డమ్ కూడా ఇదే సూత్రాన్ని పాటిస్తోంది. అంటే ఆగస్ట్ 13 దాకా సాలిడ్ స్క్రీన్లను దాని కోసం హోల్డ్ చేస్తారు. ఇవి కాకుండా అజయ్ దేవగన్ సన్నాఫ్ సర్దార్ 2, జాన్వీ కపూర్ పరం సుందరిలు జూలై 25నే వస్తున్నాయి. వీటి ప్రభావం ఏపీ, తెలంగాణ కాదు కానీ ఇతర రాష్ట్రాలు, ఓవర్ సీస్ లో ఉంటుంది. సో అతడు యునానిమస్ గా అన్ని చోట్ల చెప్పుకోదగ్గ కౌంట్ లో థియేటర్లు దక్కించుకుంటేనే రికార్డులు సాధ్యమవుతాయి. మరి ఇంతటి కాంపిటీషన్ మధ్య ఆలా సాధ్యమా అంటే ఏమో చెప్పలేం. హక్కులు కొన్న డిస్ట్రిబ్యూటర్ మాత్రం ఇవన్నీ చూస్తూ భారీ లాభాలు వస్తాయా లేదా అనే అనుమానంతో కొంత ఆందోళన పడుతున్నారని ట్రేడ్ టాక్.





## సల్మాన్ 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'లో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ.!

మనగళం, బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ నటిస్తున్న 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ చిత్రాంగద సింగ్ కథానాయికగా నటించబోతుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాను దర్శకుడు అపూర్వ లఖియా తెరకెక్కిస్తున్నాడు. సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం ఇది. భారతదేశం-చైనా సరిహద్దులో 2020లో జరిగిన గల్వాన్ లోయ సంఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కబోతుంది. ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు అపూర్వ లఖియా వెల్లడించాడు.

## స్వైటెక్ సూపర్ విజయం



మనగళం, మహిళల సింగిల్స్ మాజీ వరల్డ్ నం.1, పోలాండ్ భామ ఇగా స్వైటెక్ వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్‌లో సెమీఫైనల్‌కు చేరుకుంది. వింబుల్డన్ టైటిల్ వేటలో అసమాన ఆటతీరుతో రెచ్చిపోతున్న స్వైటెక్.. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో లుడిమిల సామ్సోనోవపై వరుస సెట్లలో విజయం సాధించింది. 6-2, 7-5తో రష్యా అమ్మాయిని చిత్తు చేసిన స్వైటెక్ సూపర్ ఫామ్ కొనసాగించింది. మూడు ఏస్‌లు, ఐదు బ్రేక్ పాయింట్లు సాధించిన స్వైటెక్.. ఏ దశలోనూ ఇబ్బంది పడలేదు. తొలి సెట్‌ను 6-2తో అలవోకగా నెగ్గింది. రెండో సెట్లో 5-5తో సమ్సోనోవ పోటీ ఇచ్చే ప్రయత్నం చేసింది. 7-5తో మ్యాచ్‌ను రెండో సెట్లోనే ముగించిన స్వైటెక్ సెమీఫైనల్ బెర్త్ బుక్ చేసుకుంది. పాయింట్ల పరంగా 75-59తో పైచేయి సాధించిన స్వైటెక్.. సొంత సర్వ్‌లో 8 గేములు గెలుపొందింది. ఓవరాల్‌గా స్వైటెక్ 13 గేములు నెగ్గగా.. సమ్సోనోవ ఏడు గేమ్ పాయింట్లతోనే సరిపెట్టుకుంది. మరో క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో స్విస్ అమ్మాయి బెలింద బెన్సిక్ సూపర్ విక్టరీ నమోదు చేసింది. ఏడో సీడ్ రష్యా అమ్మాయి మిరా అండ్రీవను వరుస సెట్లలో టైబ్రేకర్లలో ఓడించింది. 7-6(7-3), 7-6(7-2)తో వరుస సెట్లు టైబ్రేకర్‌కు దారితీశాయి. టైబ్రేకర్‌లో పైచేయి సాధించిన బెన్సిక్.. అండ్రీవను ఇంటిదారి పట్టించింది. అండ్రీవ, బెన్సిక్ చెరో బ్రేక్ పాయింటే సాధించటంతో మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠగా సాగింది. పాయింట్ల పరంగా 94-85తో బెన్సిక్ ఆధిపత్యం చూపించింది. నేడు జరిగే సెమీఫైనల్స్‌లో టాప్ సీడ్ అరినా సబలెంక (బెలారస్), అనిసిమోవ (అమెరికా) తలపడనుండగా.. బెన్సిక్, స్వైటెక్‌లు మరో సెమీస్‌లో తాడోపేడో తేల్చుకోనున్నారు.

## ఇక్కడ భారత జట్టుకు చేదు అనుభవాలు ఎక్కువ..



మనగళం, లార్డ్స్ మైదానంలో టీమిండియా టెస్ట్ రికార్డు అంతగా ఆశాజనకంగా లేదు. 19 మ్యాచ్‌లలో 12 మ్యాచ్‌లలో ఓటమి చవిచూసింది.కేవలం 3 విజయాలు మాత్రమే సాధించింది. చివరగా 2014లో ఎంఎస్ ధోని కెప్టెన్సీలో గెలిచింది. తర్వాత టీమిండియా 2021లో ఇంగ్లాండ్‌ను ఘోరంగా ఓడించింది. భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో మూడో మ్యాచ్ రేపు అంటే జూలై 10 నుంచి లండన్‌లోని చారిత్రాత్మక మైదానం లార్డ్స్?లో జరగనుంది. భారత జట్టు ఈ మైదానంలో ఇప్పటివరకు మొత్తం 19 మ్యాచ్‌లు ఆడింది. లార్డ్స్ పిచ్‌పై భారత జట్టుకు రికార్డు అంతగా బాగోలేదు. భారత్ గెలిచిన మ్యాచ్‌ల కంటే డ్రా చేసుకున్న మ్యాచ్‌లే ఎక్కువగా ఉన్నాయి. ఈ చారిత్రాత్మక మైదానంలో భారత జట్టు అంతగా రాణించలేకపోయింది. భారత జట్టు రికార్డు చాలా పేలవంగా ఉంది. భారత్ ఈ మైదానంలో మొత్తం 19 టెస్ట్ మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 12 మ్యాచ్‌లలో ఓటమి చవిచూసింది. కేవలం 3 మ్యాచ్‌లలో మాత్రమే విజయం సాధించింది. ఇక 4 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఈ మూడు విజయాలలో రెండు, గత మూడు పర్యటనలలో సాధించినవే కావడం గమనార్హం.భారత జట్టు మొదటగా 1986లో కపిల్ దేవ్ కెప్టెన్సీలో ఈ మైదానంలో విజయం సాధించింది. ఆ తర్వాత రెండో విజయం సాధించడానికి భారత జట్టు ఏకంగా 28 సంవత్సరాలు ఎదురుచూడాల్సి వచ్చింది. టీమిండియా ఆ తర్వాత 2014లో ఎంఎస్ ధోని కెప్టెన్సీలో గెలిచింది. ఈ మైదానంలో మూడో, చివరి విజయం విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో లభించింది. టీమిండియా 2021లో ఇంగ్లాండ్‌ను ఘోరంగా ఓడించింది. భారత్, ఇంగ్లాండ్ మధ్య ఇప్పటివరకు సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు జరిగాయి. మొదటి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ భారత జట్టును 5 వికెట్ల తేడాతో ఓడించింది. ఇంగ్లాండ్ 371 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించింది. ఆ తర్వాత రెండో మ్యాచ్‌లో పుంజుకున్న భారత జట్టు, ఇంగ్లాండ్‌ను 336 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసింది. భారత జట్టు ఇంగ్లాండ్ ముందు 608 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. ఇంగ్లాండ్ జట్టు ఈ లక్ష్యాన్ని ఛేదించలేక కేవలం 271 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో సిరీస్ 1-1తో సమంగా ఉంది. లార్డ్స్‌లో జరిగే ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌లో ఆధిక్యం సాధించాలని ఇరు జట్లు పట్టుదలగా ఉన్నాయి.

## దయాల్ దీనగాథ



మనగళం, టీమిండియా యువ పేసర్, ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తరఫున ఆడుతున్న యశ్ దయాల్ పై ఒక యువతి లైంగిక వేధింపుల ఆరోపణలు చేసింది. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా నమోదు చేసింది. యువతి ఫిర్యాదు మేరకు దయాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ కేసు తీవ్రతను గుర్తించిన దయాల్ తనపై వచ్చిన ఆరోపణలపై తొలిసారి స్పందించాడు. తనపై కేసు నమోదు చేసిన అమ్మాయిపైనే యశ్ దయాల్ పలు ఆరోపణలు చేశాడు. యువతిపై చర్యలు తీసుకోవాలని ప్రయాగ్‌రాజ్ పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఇంతకీ యువతిపై యశ్ దయాల్ చేసిన ఆరోపణలు ఏమిటంటే, తనపై అనేక ఆరోపణలు చేసిన ఆ యువతి తన ఐఫోన్, ల్యాప్‌టాప్ దొంగిలించిందని దయాల్ ఆరోపించాడు. అంతేకాకుండా, తన నుంచి లక్షల రూపాయలు తీసుకుని దుర్వినియోగం చేసిందని కూడా పేర్కొన్నాడు. లైంగిక వేధింపుల ఆరోపణలపై యశ్ దయాల్ స్పందిస్తూ.. 2021లో ఈ యువతి న్స్టాగ్రామ్‌లో పరిచయం అయింది. ఆ తర్వాత ఇన్‌స్టాగ్రామ్‌లోనే మా ఇద్దరి మధ్య మాటలు పెరిగాయి. మా మధ్య ఉన్న స్నేహాన్ని దుర్వినియోగం చేసుకుని, ఆ అమ్మాయి నాకు, నా కుటుంబ సభ్యులకు ఆరోగ్యం బాగోలేదని అబద్ధం చెప్పి, చికిత్స కోసమని నా దగ్గర లక్షల రూపాయలు తీసుకుంది. ఈ డబ్బు తీసుకునేటప్పుడు వీలైనంత త్వరగా తిరిగి ఇస్తానని చెప్పుకొచ్చింది. కానీ ఇప్పటివరకు ఒక్క పైసా కూడా తిరిగి ఇవ్వలేదు. అంతేకాకుండా, ఆ అమ్మాయి నా ఐఫోన్ , ల్యాప్‌టాప్ దొంగిలించింది" అని యశ్ దయాల్ ఆరోపించాడు. ఈ విషయమై ప్రయాగ్‌రాజ్‌లోని ఖుల్దాబాద్ పోలీస్ స్టేషన్‌లో మూడు పేజీల ఫిర్యాదును కూడా నమోదు చేశాడు. ఆ యువతిపై వీలైనంత త్వరగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశాడు. జూలై 7న యశ్ దయాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇందిరాపురం నివాసి అయిన ఒక యువతి ఫిర్యాదు చేసింది. యశ్ దయాల్ పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, అలాగే యశ్ దయాల్ తనను తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేశాడని చెప్పుకొచ్చింది. వారిని చాలాసార్లు కలిశానని ఆ యువతి ఆరోపించింది. ఇప్పుడు తనను పెళ్లి చేసుకోమని దయాల్‌ను అడిగినప్పుడు, అతను తనపై శారీరక దాడి చేశాడని ఆరోపిస్తూ యువతి ఫిర్యాదు నమోదు చేసింది. ఫిర్యాదు మేరకు దయాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీని తర్వాత యశ్ దయాల్, యువతిపై దొంగతనం, డబ్బు తీసుకున్న ఆరోపణలు చేయడం ద్వారా ఈ కేసు కీలక మలుపు తిరిగింది. ముందుముందు ఇంకేం జరుగుతుందో చూడాలి.

## శుభమన్ గిల్‌కు గంగూలి వార్నింగ్



మనగళం, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ తొలి టెస్ట్‌లో అదరగొట్టినా, సౌరవ్ గంగూలీ ఇది కేవలం హనీమూన్ పీరియడ్ మాత్రమేనని హెచ్చరించారు. రాబోయే మ్యాచ్‌లలో ఒత్తిడి పెరుగుతుందని, గిల్ ఎలా రాణిస్తాడో చూడాలని గంగూలీ అన్నారు. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో శుభమన్ గిల్ అద్భుతంగా ఎగబాకాడు. భారత టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ తన కెరీర్‌ను అద్భుతంగా మొదలుపెట్టాడు. తన కెప్టెన్సీలో భారత జట్టు ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో విజయం సాధించింది. అయితే, మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ భారత కెప్టెన్‌ను రాబోయే కష్టాల గురించి ముందుగానే హెచ్చరించారు. భారత జట్టు మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ శుభ్‌మన్ గిల్ ప్రదర్శనను ప్రశంసించారు. అయితే అసలైన కెప్టెన్సీ సవాలు ఒత్తిడి పెరిగినప్పుడు మొదలవుతుందని ఆయన గుర్తు చేశారు. సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. "బ్యాటింగ్ చేస్తూ అతని అత్యుత్తమ ప్రదర్శనను నేను ఇప్పటివరకు చూశాను. అతను ఇప్పుడు కెప్టెన్ అయ్యాడు. ఇది హనీమూన్ పీరియడ్. కానీ కాలంతో పాటు అతనిపై ఒత్తిడి పెరుగుతుంది. రాబోయే మూడు టెస్ట్ మ్యాచ్‌లలో ఈ ఒత్తిడి మరింత పెరుగుతుంది" అని అన్నారు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. అతను మొదటి రెండు టెస్ట్ మ్యాచ్‌లలో 146.25 సగటుతో 585 పరుగులు చేశాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో గిల్ మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ, ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.తన ఈ అద్భుత ప్రదర్శనతో భారత్ ఇంగ్లాండ్‌పై రెండో టెస్ట్‌లో 336 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. అంతకుముందు లీడ్స్‌లో జరిగిన సిరీస్ మొదటి మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో అతను 147 పరుగులు చేశాడు. లీడ్స్‌లో భారత్ మొదటి టెస్ట్ మ్యాచ్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడిపోయింది. మూడో టెస్ట్ గురువారం నుంచి లార్డ్స్‌లో ప్రారంభం కానుంది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో గిల్ దూకుడు సిరీస్‌కు ముందు 24 ఏళ్ల శుభ్‌మన్ గిల్ 23వ స్థానంలో ఉన్నాడు. బుధవారం విడుదలైన ఐసీసీ టెస్ట్ బ్యాట్స్‌మెన్‌ల తాజా ర్యాంకింగ్స్‌లో 15 స్థానాలు ఎగబాకి తన కెరీర్‌లో అత్యుత్తమ ఆరో ర్యాంకుకు చేరుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో చేసిన 430 పరుగులతో, అతను ఇప్పటివరకు రెండు టెస్టుల్లో మొత్తం 585 పరుగులు చేశాడు. ఇంకా సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. గిల్ కెరీర్‌లో అంతకు ముందు అత్యుత్తమ ర్యాంకింగ్ 14, అది సెప్టెంబర్ 2023లో సాధించాడు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310